# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY | తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 74 | విశాఖపట్నం | 14-12-2025 ఆదివారం | చీఫ్ ఎడిటర్ : ఎస్.ఎస్. రాజు | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 74 | VISAKHAPATNAM | 14-12-2025 SUNDAY | CHIEF EDITOR: S.S. RAJU | Pages:8 | Rate: Rs.5/-

Visakhapatnam, Srikakulam, Allurisitarama, Rajamahendravaram, Vijayawada, Tirupati, Anathapuram



రిపోర్టర్లు కావలెను

పతాకం న్యూస్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.
అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.
ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇంఛార్జ్ : ఎల్.కృష్ణ రావు

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9849349934


ఏ స్థాయిలో ఉన్నా.. వారిని ఎప్పటికీ

## మరువకూడదు: లోకేశ్



**మంగళగిరి, పతాకం న్యూస్:** విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నా తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను ఎప్పటికీ మరువకూడదు అని మంత్రి లోకేష్ అన్నారు. శనివారం గుంటూరు జిల్లా మంగళగిరి మండలం ఎర్రపాలెం గ్రామంలో ఉన్న డాన్ బాస్కో పాఠశాల స్వర్ణోత్సవాలకు లోకేష్ హాజరయ్యారు. పాఠశాలను స్థాపించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. నూతనంగా ఏర్పాటు చేసిన సైన్స్ ప్రయోగశాలను ప్రారంభించారు. డాన్ బాస్కో పాఠశాల వ్యవస్థాపక ఛైర్మన్ చిన్నప్ప విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జీవితంలో విలువలు ఎంతో ముఖ్యమని.. వాటిని విద్యార్థులు ఆచరించాలని హితవు పలికారు. పాఠశాల అభివ ృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. తాను ఈ స్థాయిలో ఉండటానికి ఉపాధ్యాయురాలు మంజుల, అధ్యాప కులు, మంత్రి నారాయణ, రాజిరెడ్డి కారణమని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నా తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను ఎప్పటికీ మరువకూ దదని సూచించారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన ఫాదర్లను సత్కరించారు.



## హైదరాబాద్‌కు చేరుకున్న లియోనల్ మెస్సి

**హైదరాబాద్, పతాకం న్యూస్:** అర్జెంటీనా ఫుట్బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయం వద్ద అభిమానులు ఘనస్వాగతం పలికారు. ఎయిర్ పోర్టు నుంచి నేరుగా ఫలక్నుమా ప్యాలెస్కు వెళ్లారు. అక్కడ వందమందితో ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్లో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 6.30 గంటలకు మెస్సీ బ ృందం ఉప్పల్ స్టేడియానికి చేరుకుంటుంది. మెస్సి పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. కోల్కతాలో ఉద్రిక్తతలు తలెత్తిన నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు బందోబస్తు పెంచారు. 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా'లో భాగంగా మెస్సి భారత్‌లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే.

విఖ్యాత ఫుట్‌బాలర్‌గా పేరు ప్రఖ్యాతులు..వేలాది కోట్ల ఆస్తి..అయినా హంగు, ఆరాటం, దర్పం మచ్చుకైనా కనిపించవు మెస్సీలో. 'ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలి' అనే సామెతకు నిలువుటద్దంగా నిలుస్తాడు.

లగ్జరీలకు అతడు ఆమడ దూరంలో ఉంటాడు. పైగా..' ఫుట్‌బాల్‌ను అమితంగా ఇష్టపడే రొసారియోకు చెందిన సాధారణ బాలుడిని' అని మెస్సీ అనడం అతడి వినమ్రతకు నిదర్శనం.2022 కతార్‌లో జరిగిన ఫిఫా వరల్డ్‌కప్.. ఒకరకంగా మెస్సీకి చివరి అవకాశం. మెగా టోర్నీ తొలి మ్యాచ్‌లోనే సౌదీ అరేబియా చేతిలో ఓటమి. ఇంత గొప్ప ఆటగాడి కెరీర్ వరల్డ్‌కప్‌ను అందుకోకుండానే ముగుస్తుందా? అనే నిర్వేదం. కానీ, డీలా పడిన జట్టులో స్ఫూర్తిని రగిల్చిన మెస్సీ.. వరుస విజయాలతో జట్టును ఫైనల్‌కు చేర్చాడు. ఫ్రాన్స్‌తో టైటిల్ ఫైట్‌లో డ్రామా నడిచినా.. షూటౌట్‌లో అర్జెంటీనాను గెలిపించిన మెస్సీ.. 'గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్'గా తనపేరును చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించుకొన్నాడు.

విశాఖను నాలెడ్జ్ ఎకానమీ హబ్‌గా

## తీర్చిదిద్దుతాం: వాసంశెట్టి



**అమరావతి, పతాకం న్యూస్:** సీఎం చంద్రబాబు నేతృత్వంలో విశాఖపట్నం నగరాన్ని నాలెడ్జ్ ఎకానమీ హబ్‌గా, ఐటీ-పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్ స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులే ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని, ఇటీవల విశాఖలో ప్రారంభమైన కాగ్నిజెంట్ సంస్థ ద్వారా వేలాది ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నేతలు హాస్యాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు.

గత ఐదేళ్ల పాలనలో విశాఖను గంజాయి, ఫ్యాక్షనిజం కేంద్రంగా మార్చారని ఆయన ఆరోపించారు. కాగితాలపై పెట్టుబడులు చూపించి, నకిలీ పెట్టుబడిదారుల పేరుతో భూములు కేటాయించే ప్రయత్నాలు చేశారని మండిపడ్డారు. ఈ విధానాల వల్లే ప్రజలు 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితం చేశారనే విషయాన్ని వైసీపీ నేతలు గుర్తుంచుకోవాలని సూచించారు. మెడికల్ కాలేజీల విషయంలో పీపీపీ మోడల్‌పై అసత్య ప్రచారం చేస్తూ కోటి సంతకాలు సేకరించడం రాజకీయంగా హాస్యాస్పదంగా ఉందని సుభాశ్ అన్నారు. అసెంబ్లీకి రాకుండా బయట విమర్శలు చేయడం తగదని, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి సభలో ప్రజా సమస్యలపై మాట్లాడాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదన్నారు.

## చంద్రబాబు విధానాలే నా విజయానికి కారణం: కొండపల్లి



**అమరావతి, పతాకం న్యూస్:** ఏ రాష్ట్రంలో లేని విధంగా నూతన పారిశ్రామిక విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఏపీ చాంబర్స్ బిజినెస్ ఎక్స్ పోలో మంత్రి మాట్లాడుతూ.. పాతికేళ్ళ క్రితం చంద్రబాబు ఎలా ఆలోచించారో చూశామని.. ఐటీకి భవిష్యత్తు ఉంటుందని, నాటి యువతను ప్రోత్సహించారని గుర్తుచేశారు. అవసరమైన మౌళిక సదుపాయాలను ఆ నాడు ఏర్పాటు చేశారని తెలిపారు. తాను ఐటీ రంగంలో 16 ఏళ్ళు రాణించానంటే చంద్రబాబు నాయుడు ఆనాడు ఏర్పాటు చేసిన విధానాలే కారణమని చెప్పుకొచ్చారు. ప్రతీ ప్రొడక్ట్ కూడా భారత సమాజంలో విక్రయించే అవకాశం ఉంటుందని.. ప్రపంచంలో వాడే ప్రతీ వస్తువు భారత్‌లో వినియోగిస్తారని తెలిపారు.

## 16న నూతన కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు: అనిత

**అమరావతి, పతాకం న్యూస్:** రాష్ట్రంలో కొత్తగా కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల నిరీక్షణకు తెరపడనుంది. ఈ నెల 16వ తేదీన వారికి నియామక పత్రాలు అందజేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభిం చనున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ముఖ్యమంత్రి పాల్గొనే ఈ కార్యక్రమం కోసం జరుగుతున్న ఏర్పాట్లను ఆమె స్వయంగా పరిశీలించారు. డీఐజీ ఏసుబాబు, గుంటూరు జిల్లా ఎస్పీ వకుళ్ జిందాల్, బెటాలియన్ కమాండెంట్ నగేష్ బాబుతో కలిసి ఆమె ఏర్పాట్లను పర్యవేక్షించి, పలు సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన అభ్యర్థులు తమ కుటుంబ



సభ్యులతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా విస్త ృత ఏర్పాట్లు చేస్తున్నట్లు హోంమంత్రి తెలిపారు.

ఈ మేరకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు.



హైదరాబాద్‌కు చేరుకున్న **రాహుల్ గాంధీ**

2లో



మూడేళ్లుగా ఇండస్ట్రియల్ మిక్స్‌డ్ ఆయిల్ అక్రమ రవాణా!

7లో


పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY | తెలుగు దినపత్రిక

ధర్మం కోసం పోరాటం చేస్తున్నా..
అవినీతి, అక్రమాలను బయటకు తీస్తున్నా..
పతాకం న్యూస్‌కు సహకరించగలరు

సంవత్సరం చందా రూ. 2000

PATHAKAM NEWS
State Bank of India
A/c No: 44576280686
IFSC:SBIN00021297
DUVVADA BRANCH

పతాకం న్యూస్ APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# విద్వేష వ్యాప్తి

స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం తమిళనాడులో మతోన్మాద ఉద్రిక్తతలను రెచ్చగొట్టేందుకు బిజెపి, ఇతర హిందూత్వ మతోన్మాద శక్తులు ప్రయత్నిస్తుండడం ఆందోళనకరం. మదురై జిల్లాలోని తిరుప్పరన్‌కుండ్రమ్ కొండపై వున్న ఆరాధనా స్థలాల చుట్టూ వివాదాన్ని లేవనెత్తడం దారుణం. ఆ కొండపై మూడు ఆలయాలు, దర్గాతోపాటు అనేక ప్రాచీన జైన గుహలు కూడా వున్నాయి. అనేక శతాబ్దాలుగా, ఈ కొండ మత సామరస్యతకు, శాంతియుత సహజీవనానికి ప్రతీకగా నిలిచింది. వివిధ మత విశ్వాసాలకు చెందిన ప్రజలు పరస్పర గౌరవంతో వారి వారి మతపరమైన ఆచారాలు, పద్ధతులను పాటిస్తూ వచ్చారు. వివిధ కమ్యూనిటీల సభ్యులు ఎలాంటి విద్వేషాలు లేకుండా కలిసి జీవిస్తూ వచ్చారు. అయితే, తమిళనాడులో రాజకీయ లబ్ధి పొందే లక్ష్యంతో, బిజెపి నేతలు ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆ ప్రదేశాన్ని 'దక్షిణాది అయోధ్య'గా ముద్ర వేశారు. అక్కడున్న వాతావరణాన్ని చెడగొట్టేందుకు, అసమ్మతి, విద్వేషాలను మరింత పెంచేలా సోషల్ మీడియాను కూడా ఉపయోగించి దాన్ని మరింత విస్తరింపజేశారు. ఎన్నో శతాబ్దాలుగా సామరస్యంతో జీవిస్తున్న వివిధ మతాల ప్రజల మధ్య చిచ్చుపెట్టడానికే బిజెపి నాయకులు మద్రాసు హైకోర్టు మదురై బెంచ్ ముందు కేసు దాఖలు చేశారు. ఇప్పుడు ఈ అంశంపై పిటిషన్‌ను విచారిస్తూ గత కోర్టు రూలింగ్స్‌ను, చారిత్రక రికార్డులను, ఆరాధనా స్థలాల చట్టం(1991)ని బెంచ్ విస్మరించడం దురదృష్టకరం. సికిందర్ బాదుషా దర్గాకు పక్కనే బ్రిటిష్ కాలం నాటి సర్వే పిల్లర్‌పైన కార్తీక దీపాన్ని వెలిగించడానికి పిటిషనర్‌ను అనుమతించడం ద్వారా కోర్టు మతోన్మాద శక్తులకు ఒక అవకాశాన్ని కలిగించింది. రాష్ట్ర ప్రభుత్వం, ఆలయ పాలనా యంత్రాంగం అభ్యంతరాలను పక్కనబెట్టిన సింగిల్ జడ్జి బెంచ్, దీని కోసం సిఐఎస్‌ఎఫ్ రక్షణ కోరేందుకు కూడా పిటిషనర్‌ను అనుమతించడం విచారకరం. ఈ చర్యలు, ప్రకటనలన్నీ కూడా గతంలోని తీర్పులను పట్టించుకోక పోవడమే కాక శాంతి భద్రతలకు సంబంధించిన అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ అధికారాన్ని కూడా పక్కనబెట్టడం ద్వారా రాజ్యాంగ సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే జస్టిస్ స్వామినాథన్‌పై అభిశంసన తీర్మానాన్ని ప్రతిపాదించాలని ఇండియా వేదిక ఎంపీలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ సమర్పించడం సబబైనది. మతోన్మాద శక్తులు ఏర్పాటు చేసిన నిరసనల్లో చేరేందుకు మదురై, తమిళనాడు ప్రజలు తిరస్కరించడం ద్వారా రాష్ట్ర బహుళ సంప్రదాయాలను పరిరక్షించడం అభినందనీయం. ఈ విద్వేష అంశాన్ని దృఢంగా ఎదుర్కొనడంలో రాష్ట్రంలోని డిఎంకె ప్రభుత్వం తీసుకున్న వైఖరి ప్రశంసనీయం. సిపిఎం నాయకుడు, మదురై ఎంపి ఎస్.వెంకటేశన్‌ను హిందూత్వ గ్రూపులు లక్ష్యంగా చేసుకోవడం, ఆయనను హత్య చేస్తామంటూ బెదిరించడం గర్హనీయం. ఈ అంశాన్ని ఆర్‌ఎస్‌ఎస్ జాతీయ వివాదంగా మార్చేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నదనడానికి ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తాజా వ్యాఖ్యలే నిదర్శనం. హింసను ప్రేరేపించేలా "హిందువులు మేల్కోవాలంటూ" తీవ్ర వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధ్యతారహితం. ప్రస్తుతం న్యాయ పరిధిలోవున్న ఈ సమస్యను జాతీయ స్థాయిలో తీవ్రతరం చేయాల్సిన అవసరం ఉందనడం, తిరుప్పరం కుండ్రం అంశాన్ని తీవ్రతరం చేయాల్సివస్తే ఉద్రిక్తతలు, హింస చెలరేగుతాయని హెచ్చరించడం, తమిళనాడులో హిందువులు మేల్కొంటే ఈ సమస్య ఇక్కడే పరిష్కారమవుతుందని మోహన్ భగవత్ రెచ్చగొట్టడం కుట్ర పూరితమైనవి. ఇదిలా వుండగా సనాతన ధర్మం జపం చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి ఈ విషయంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం విద్వేష వాతావరణాన్ని మరింతగా విస్తరింపజేసే ప్రయత్నమే! ప్రజల జీవనోపాధులపై, రాజ్యాంగ హక్కులపై మోడీ ప్రభుత్వం చేస్తున్న దాడుల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి సంఘ పరివార్ పాల్పడుతున్న ఇటువంటి మతోన్మాద రాజకీయాలను ప్రజాస్వామ్య శక్తులు, లౌకిక భావ సారూప్యత కలిగిన ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించాలి. భారతీయ సాంప్రదాయమైన భిన్నత్వంలో ఏకత్వాన్ని పరిరక్షించుకోవాలి.

## ఉండవల్లి లేఅవుట్ అభివ ృద్ధి ప్రారంభం - నెల రోజుల్లో జరీబు భూసమస్య పరిష్కారం: పెమ్మసాని



**అమరావతి, పతాకం న్యూస్:** రాజధాని రైతుల సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. అమరావతిలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో నేడు త్రిసభ్య కమిటి సమావేశమైంది. పెమ్మసాని చంద్రశేఖర్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీవాత్సవ సహా పలువురు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించారు. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు. జరీబు భూముల సమస్యల పరిష్కారానికి నెల రోజుల సమయం పడుతుందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. సంబంధిత అధికారులు నేల స్వభావంపై పరీక్షలు నిర్వహించిన అనంతరం నిర?యం తీసుకుంటామని చెప్పారు. సీఆర్డీఏ కార్యకలాపాలపై ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. ఉండవల్లి లేఅవుట్ అభివ ృద్ధి ప్రారంభమైందని పేర్కొన్నారు. లంక భూముల సమస్య కూడా పరిష్కారమైందని చెప్పారు. 7 వేల ప్లాట్ల రిజిస్ట్రేషన్ పెండింగ్‌లో ఉందని వివరించారు. "భూ సమీకరణ చేయని భూముల్లో ప్లాట్లు పొందిన వారి సమస్య పెండింగ్‌లో ఉంది. అక్కడ రైతులతో ఎమ్మెల్యే, మంత్రి మాట్లాడాక భూసేకరణకు వెళ్తాం. వేరే చోట్ల ప్లాట్లు కావాలని అడిగిన వారికి లాటరీ ద్వారా కేటాయించే చర్యలు తీసుకుంటాం. పెద్ద ప్లాట్లు పొందేవారు కొంత సమయం వేచి ఉండాలి. కమర్షియల్ ప్లాట్లలో వాస్తు ప్రకారం ఉండాలని కొందరు అడిగారు. 7 ఎకరాల మేర ప్లాట్లు మార్చాల్సి ఉంటుంది. రైతులు మళ్లీ వాస్తు పేరిట రావొద్దని కోరుతున్నాం. 26 గ్రామాల్లో అభివ ృద్ధి పనుల డీపీఆర్‌లు సిద్ధం చేస్తున్నాం. వారంలో డీపీఆర్‌లు సిద్ధం చేసి నెలాఖరులోగా పనులు ప్రారంభిస్తాం. సామాజిక అభివ ృద్ధిలో భాగంగా కమ్యూనిటీ హాళ్లు, శ్మశానాలు నిర్మిస్తాం. వీటికి భూమి, నిధులు సమకూరుస్తాం. రాజధాని గ్రామాల్లో పారిశుద్ధ్య సిబ్బంది సంఖ్య పెంచుతాం"- పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. భూసమీకరణ చేయని భూముల్లో 921 ప్లాట్లు రైతులకు వచ్చాయని మంత్రి నారాయణ అన్నారు. రైతుల నుంచి వీఆర్ఎస్ ద్వారా అభిప్రాయ సేకరణ చేశామన్నారు. వేరే చోట ప్లాట్లు తీసుకోవడానికి కొందరు సమ్మతించారని మంత్రి నారాయణ తెలిపారు. కొందరు రైతులు వేచి చూస్తామని తెలిపినట్లు ఆయన వివరించారు. మరికొందరు తర్వాత చెబుతామన్నారని మంత్రి స్పష్టం చేశారు. రైతులకు కేటాయించిన వాటిలో 7,628 ప్లాట్ల రిజిస్ట్రేషన్ పెండింగ్‌లో ఉందని ఆయన అన్నారు. వేర్వేరు కారణాలతో రిజిస్ట్రేషన్లు చేసుకోవడం లేదని వెల్లడించారు. 1,697 ప్లాట్ల రిజిస్ట్రేషన్‌కు ఎలాంటి ఇబ్బంది లేదని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఎఫ్ఎస్ఐ పెంచాలని కొందరు రైతులు అడిగారని నారాయణ తెలిపారు.

## పాడేరులో ఘనంగా యునైటెడ్ క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ మెగా క్రిస్మస్ వేడుకలు



**పాడేరు, పతాకం న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు కేంద్రంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో శనివారం UCYA (యునైటెడ్ క్రిస్టియన్ యూత్ అసోసియేషన్) ఆధ్వర్యంలో మెగా క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా పాల్గొన్న పాడేరు నియోజకవర్గ ఇంచార్జి గిడ్డి ఈశ్వరి, రాష్ట్ర ఎస్సీ-ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు సివేరి అబ్రహం కేకు కట్ చేసి, అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. వాక్యోపదేశ కులుగా అంతర్జాతీయ వర్తమానికులు, హోసన్న మినిస్ట్రీస్ అధినేత పాస్టర్ జాన్ వేస్లీ ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కోడలి విజయ్ కుమార్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ, క్రీస్తు బోధనలు అందరికీ ఆచరణీయమైనవని, పాపులను రక్షించడానికే లోక రక్షకుడిగా యేసుక్రీస్తు జన్మించాడని, ఆయన మార్గంలో అందరూ నడుచుకోవాలని సూచించారు.వేడుకలు భక్తి శ్రద్ధలతో జరిగాయి.ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్లు, విశ్వాసులు పాల్గొన్నారు.

## 'అరకులోయ'లో రోడ్డు ప్రమాదాల నివారణకు సీఐ హిమగిరి చర్యలు .. ప్రమాద స్థలాల్లో స్టాపర్స్ ఏర్పాటు




**అరకులోయ, పతాకం న్యూస్:** అరకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎల్. హిమగిరి ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా, అరకు వ్యాలీ పరిధిలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను సందర్శించి, ప్రమాదాలు నివారించేందుకు స్టాపర్స్ (రంబుల్ స్ట్రిప్స్/స్పీడ్ బ్రేకర్స్) ఏర్పాటు చేశారు. పాణిరంగిని పెట్రోల్ బంకు దగ్గర, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ సమీపంలో, అల్లూరి రిసార్ట్స్ మెయిన్ రోడ్ వద్ద, బురద గెడ్డ సమీపంలో స్టాపర్స్ పెట్టించారు. ఈ చర్యలతో రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని అధికారులు ఆశిస్తున్నారు. అరకు, అనంతగిరి, డుంబ్రిగూడ మండలాల పరిధిలోని టూరిజం ప్రాంతాలకు అధిక సంఖ్యలో టూరిస్టులు వస్తున్న నేపథ్యంలో, వాహనదారులు జాగ్రత్తగా వాహనాలు నడపాలని సీఐ హిమగిరి సూచించారు. ప్రజలు, టూరిస్టులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు లేకుండా ఉండేందుకు టూరిజం స్థలాల్లో పోలీస్ బందోబస్తు కల్పించినట్లు తెలిపారు.ఈ చర్యలు రోడ్డు భద్రతను పెంపొందించి, ప్రమాదాలను అరికట్టేందుకు దోహదపడతాయని స్థానికులు స్పందిస్తున్నారు.

## కోతులు బారి నుండి నుండి మా పిల్లలు రక్షించాలని గిరిజనుల వేడుకోలు



**అనకాపల్లి, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా రావికమతం మండలం సాంఘిక సంక్షేమ హాస్టల్లో96 గిరిజన విద్యార్థులు చదువు కోసం హాస్టల్లో చేరారు. ఈ హాస్టల్లో రావికమతం, వి. మాడుగుల మండలాల పరిధిలో ఆవురువాడ. చీమలపాడు పంచాయతీ పరిధి గ్రామాల్లో రాయపాడు. పెదగరువు, జోగంపేట, అజయ్యపురం, కళ్యాణ్ లోవ, చీమలపాడు తోపాటు మాడుగుల మండలం పరిధిలో గౌరిగడ్డ గ్రామాల్లో ఆదివాసి గిరిజన పిల్లలు మెరుగైన చదువు కోసం రావికమతం మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ హాస్టల్లో చేరారు. జిల్లా ఉన్నత స్థాయి అధికారులు నిర్లక్ష్యం వల్ల గత నెల రోజులుగా కోతులు గిరిజన విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తుంటే, ఎటువంటి చర్యలు చేపట్లేదు. 8వ తేదీ న ఆదివాసి కొందు విద్యార్థులను సేదరి మంగా( 9) పాంగి స్నేహ (7) లపై కోతులు దాడి చేస్తే వెంటనే హాస్టల్ సంక్షేమ అధికారి నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ తీసుకెళ్లి వైద్య సేవలు అందించారు. ఈ విషయంలో పత్రికలో రావడంతో వార్తలు చూసి తల్లిదండ్రులందరూ మా పిల్లలకు రక్షణ కల్పించాలని ఆందోళన చేయడం మొదలుపెట్టారు. కొండ ఆనుకొని ఉన్న ప్రాంతాల్లో అవడంవల్ల మమ్మల్ని కనీసం పట్టించుకోవడం లేదు హాస్టల్ అనేది అడివి లో ఉన్నట్టుగా ఉంది జిల్లా ఉన్న స్థాయి అధికారులు ఒక రాత్రి బస ఏర్పాటు చేయాలి. నేటికీ జిల్లా అధికారి యంత్రాంగం కనీసం స్పందన కూడా లేదని దీనితో గిరిజన విద్యార్థి పిల్లలు తన సొంత గ్రామాలకు హాస్టల్ విడిచి వెళ్లిపోయారు. దీనికి ప్రధాన బాధ్యత జిల్లా అధికారి నిర్లక్ష్యం కనిపిస్తుంది. మా పిల్లలు సోమవారం వసతి గృహానికి వస్తాం. కోతుల నుండి రక్షించే బాధ్యత అధికార యంత్రాంగం తీసుకోవాల్సిందే. ఇప్పటికే కిటికీలు సక్రమంగా లేవు, భారీ చెట్లతో నిండి ఉన్న హాస్టల్లో చెట్లు తొలగించి కోతులు భారీ నుండి రక్షణ కల్పించవలసిన అధికార ఒకరోజు రాత్రి బస్సు ఏర్పాటు చేయాలని విద్యార్థి తల్లిదండ్రులు డిమాండ్ చేయడం జరిగింది. గిరిజన విద్యార్థి తల్లిదండ్రులు పాంగి సూరిబాబు బాంగి సునీత పాంగి స్వామి గెమ్మిల ప్రసాదు. తదితరులు విజ్ఞప్తి చేస్తున్నారు. గిరిజన విద్యార్థి తల్లిదండ్రులు ఆందోళనకు మద్దతు ఇచ్చింది. తక్షణమే జిల్లా కలెక్టర్ సందర్శించి ఒక రాత్రి బస వేయాలి. కోతులు కోతులను నిర్మూలన చేయాలని కోతులు దాడి చేసిన గిరిజన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు, గిరిజన సంఘం నాయకులు పాంగి రమేష్ డిమాండ్ చేశారు.

## హైదరాబాదుకు చేరుకున్న రాహుల్ గాంధీ



**హైదరాబాద్, పతాకం న్యూస్:**ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ ఆటను ప్రత్యక్షంగా వీక్షించేందుకు దేశవ్యాప్తంగా క్రీడాభిమానులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో, హైదరాబాద్‌లో నెలకొన్న 'మెస్సీ మేనియా' వాతావరణం మధ్య కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శనివారం సాయంత్రం నగరానికి చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయానికి విచ్చేసిన రాహుల్ గాంధీకి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం వారు విమానాశ్రయం నుంచి కలిసి బయలుదేరారు. హైదరాబాద్‌లో జరగనున్న మెస్సీ ఫుట్‌బాల్ ఈవెంట్‌లో పాల్గొనేందుకే రాహుల్ గాంధీ పర్యటన ఖరారైంది. ఈ పర్యటన పూర్తిగా క్రీడలకు సంబంధించిందని, దీనికి ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదని కాంగ్రెస్ వర్గాలు స్పష్టం చేశాయి. "రాజకీయాలకు అతీతంగా, ఈ రోజు పూర్తిగా క్రీడా స్ఫూర్తితో నిండి ఉంది. మనమంతా ఫుట్‌బాల్ ప్రేమికులం" అంటూ సోషల్ మీడియాలో పోస్టులు వెలువడ్డాయి. మెస్సీ వంటి ప్రపంచ స్థాయి ఆటగాడు హైదరాబాద్ రావడం, దానికి రాహుల్ గాంధీ వంటి జాతీయ నేత హాజరుకానుండటంతో నగరంలో ఫుట్‌బాల్ సందడి తారస్థాయికి చేరింది. ఈ కార్యక్రమానికి అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

## చప్పగా సాగిన డుంబ్రిగూడ మండల సర్వసభ్య సమావేశం




**డుంబ్రిగూడ, పతాకం న్యూస్:** మండల గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశం శనివారం చప్పగా ముగిసింది. మండలంలోని ప్రజాప్రతినిధులు సమస్యలపై గట్టిగా నోరు మెదపకుండా అడపాదడపగా మాట్లాడి వదిలేశారు. దీంతో అధికారులు చెప్పినది వినడం తప్ప, ప్రశ్నించే పరిస్థితి లేకుండా పోయింది. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బి. ఈశ్వరి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. పంచాయతీరాజ్, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజినీరింగ్ శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులు ఆటంకాలు ఎదుర్కొనకుండా పూర్తి చేయాలని గసభ పంచాయతీ సిపిఎం సర్పంచ్ పి. సునీత, కొర్రాయి పంచాయతీ సర్పంచ్ కొమ్ములు, సర్పంచ్ పోరం మండల అధ్యక్షుడు కేహరి తదితర సభ్యులు కోరారు.మండల స్థాయి అధికారులు హాజరు కాకుండా కేవలం అటెండర్లు, చిన్న స్థాయి ఉద్యోగులను పంపడం సరికాదని సభ్యులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డుంబ్రిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంబులెన్స్‌ను పునరుద్ధరించి, కిల్లోగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదనపు అంబులెన్స్ ఏర్పాటు చేయాలని పీహెచ్‌సీ వైద్యాధికారులు ప్రజాప్రతినిధులకు సూచించారు. అంతేకాకుండా పని సమస్యలపై ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సి. జానకమ్మ, వైస్ ఎంపీపీ ఎస్. ఆనంద్, ఎంపీడీవో ప్రేమ్ సాగర్, మండల సభ్యులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై ఐదు రోజుల వర్క్‌షాప్ విజయవంతం




**కొయ్యూరు, పతాకం న్యూస్:** కొయ్యూరు మండలం, మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పీఎం ఉషా పథకంలో భాగంగా విద్యార్థినుల కోసం నిర్వహించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (క ృత్రిమ మేధస్సు)పై ఐదు రోజుల వర్క్‌షాప్ నిన్నటితో విజయవంతంగా ముగిసింది. ఈ వర్క్‌షాప్‌ను పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.వి.చిట్టబ్బాయి గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా.కె.సుధ మాట్లాడుతూ విద్యార్థినులు ఈ వర్క్‌షాప్‌ను సమర్ధవంతంగా వినియోగించుకుని క ృత్రిమ మేధస్సుకు సంబంధించిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సొంతం చేసుకున్నారని తెలిపారు. భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను పెంచుకునేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

ఈ వర్క్‌షాప్‌లో కోఆర్డినేటర్ డా.డి.రాజుబాబు, కామర్స్ లెక్చరర్ బోండ్ల శేఖర్, ట్రైనర్ కె.తేజేశ్వర్ పాల్గొని వివిధ అంశాలపై శిక్షణ అందించారు. ఈ శిక్షణలో క ృత్రిమ మేధస్సు పరి చయం, ఏఐ వినియోగాలు మరియు ప్రమాదాలు, జనరేటివ్ ఏఐ, ప్రాంప్ట్ ఇంజినీరింగ్, ఏఐ ద్వారా చిత్రాలు, వీడియోలు, పీపీటీలు, వెబ్‌సైట్‌లు రూపొందించడం, మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ (సహజ భాషా ప్రాసెసింగ్) వంటి అంశాలపై విపులంగా బోధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొని విద్యార్థినులను ప్రోత్సహించారు. ఐఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థినుల్లో సాంకేతిక నైపుణ్యాలు గణనీయంగా పెరిగింది.

## 'చెత్త నుంచి సంపద' కేంద్రాలకు పూర్వవైభవం తీసుకురావాలి: స్పీకర్ అయ్యన్న ఆదేశాలు



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** నర్సీపట్నం నియోజకవర్గంలో ఉన్న 'చెత్త నుంచి సంపద' తయారీ కేంద్రాలకు తిరిగి పూర్వవైభవం తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నర్సీపట్నం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగుపరచడంలో, అలాగే పంచాయతీలకు ఆదాయం పెంచడంలో ఈ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రతి మండల పరిధిలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఈ కేంద్రాల నిర్వహణపై అవగాహన కల్పించాలని సూచించారు. చెత్త నుంచి తయారయ్యే వర్మీ కంపోస్టును స్థానిక రైతులకు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఇలా చేస్తే పంచాయతీలకు అదనపు ఆదాయం లభించడంతో పాటు, రైతులకు తక్కువ ధరకు నాణ్యమైన సేంద్రియ ఎరువు అందుతుందని స్పీకర్ అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో జడ్పిటిసి రమణమ్మ, డివిజన్ అభివృద్ధి అధికారి నాగలక్ష్మి, ఆర్డీవో వి.వి. రమణ, మున్సిపల్ కమిషనర్ జె. సురేంద్ర, తహసీల్దార్ రామారావు, డి.ఎల్.పి.ఓ మూర్తి, మున్సిపల్ మరియు డీడీవో కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

## 15న పాడేరులో జరిగే ర్యాలీని విజయవంతం చేయండి: సూరిబాబు




**కొయ్యూరు, పతాకం న్యూస్:** మెడికల్ కాలేజీల ప్రవేటికరణను నిరసిస్తూ ఈ నెల 15న పాడేరు కేంద్రంగా నిర్వహించనున్న భారీ ర్యాలీకి మండలంలోని వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు, సర్పంచులు, వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు సమిష్టిగా హాజరై విజయవంతం చేయాలని వైస్సార్సీపీ రాష్ట్ర ఆర్టీఐ కార్యదర్శి నీలాపు సూరిబాబు పిలుపునిచ్చారు. అంతే కాక వైద్యసేవల్లో లోపాలు, ఆసుపత్రుల్లో సిబ్బంది కొరత, 104-108 అంబులెన్స్ సేవలు సక్రమంగా అందక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందని సూరిబాబు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు బలహీనంగా ఉన్నాయని, ప్రజలకు తక్షణం అవసరమైన వైద్య సదుపాయాలు లభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో జిల్లాకేంద్రం పాడేరులోని వైసీపీ పార్టీ కార్యాలయం నుంచి భారీ ర్యాలీలో వైఎస్సార్సీపీ శ్రేణులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూలపేట పెసా ఉపాధ్యక్షులు దేపూరి రాజుబాబు, పెట్ల గాంధీ పాల్గొన్నారు.

## రేషన్ వాహనంలో గర్భిణీ స్త్రీకి వైద్యం నిమిత్తం తరలిస్తున్న గ్రామస్తులు



**చింతపల్లి, పతాకం న్యూస్:** అంబులెన్స్ అందుబాటులో లేనందువల్ల వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం జగనన్న ప్రవేశపెట్టిన రైస్ వాహనంలో గర్భిణీ స్త్రీ కి చింతపల్లి ఏరియా హాస్పిటల్ కి మెరుగైన వైద్యము నిమిత్తము వాహనంలో స్థానికులు తీసుకొని వచ్చారు సమీప బంధువులను విచ్చరించగా చింతపల్లిమండలం మామిడి పల్లి గ్రామం నివాసం ఉంటున్న వనగల కంసల్య నిండు గరవేతి పురిటి నొప్పులు తీవ్రతరం అవ్వడంతో 108 వాహనం అందుబాటులో లేనందువల్ల రైస్ వాహనంలో అత్యవసర వైద్యము నిమిత్తం చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తీసుకొని వచ్చామని సమీప బంధువులు తెలియజేశారు.

## బూర్జలో ఉచిత పశువైద్య శిబిరం



**హుకుంపేట, పతాకం న్యూస్:** హుకుంపేట మండలం, మారు మూల బూర్జ గ్రామ పంచాయతీలో పశువైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఉప్ప పశువైద్య అధికారి వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ శిబిరంలో బూర్జ, జాకరవలస కాలనీ, తుంబవలస, వచనరంగిని గ్రామాలకు చెందిన సుమారు 360 పశువులకు వైద్యం అందించారు. పశువుల్లో లంపి చర్మ వ్యాధి లక్షణాలు గుర్తించిన వైద్యులు వాటికి వ్యాధి నిరోధక టీకాలు, ఇంజెక్షన్లు వేశారు. వ్యాధి సోకిన పశువులను వెంటనే ఐసోలేట్ చేయాలని, కనీసం 28 రోజుల పాటు ఇతర పశువుల నుండి దూరంగా ఉంచాలని, వేరు షెడ్ లేదా గదిలో పెట్టడం మంచిదని సూచించారు. దోమలు, ఈగలు, టిక్స్ నియంత్రణకు షెడ్‌లో కీటకనాశకాలు (సైపర్‌మెథ్రిన్, డెల్టామెథ్రిన్, మాలాథియన్) స్ప్రే చేయాలని, పశువు శరీరానికి కూడా వైద్యుల సలహాతో అప్లై చేయాలని తెలిపారు. అంతేకాకుండా, పోషకాహారం బలంగా అందించాలని, మెత్తని జీర్ణమయ్యే ఆహారం, గ్రీన్ ఫాడర్, పుష్కలమైన నీరు, మల్టీవిటమిన్ మినరల్ మిక్స్ ఇవ్వడం మేలని పేర్కొన్నారు. వ్యాధి నివారణకు ప్రతి పశువుకు తప్పనిసరిగా గోట్ పాక్స్ వ్యాధి నిరోధక టీకాలు వేయాలని, 6 నెలలు పైబడిన పశువులకు ఏటా ఒకసారి రిపీట్ చేయాలని, కొత్తగా వచ్చిన పశువులను 21 రోజులు క్వారంటైన్‌లో ఉంచాలని హుకుంపేట, ఉప్ప పశువైద్య శాఖ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో దిలీప్ కుమార్, ప్రవీణ్, నవీన్, సందీప్, కొండబాబు, లోకేష్, మోహన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## జన్మభూమి ఎక్స్‌ప్రెస్ రైళ్ల వేళల్లో మార్పు




**విశాఖపట్నం, పతాకం న్యూస్:** దక్షిణ మధ్య రైల్వే, విశాఖపట్నం-లింగంపల్లి మధ్య నడిచే జన్మభూమి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (12805/12806) రైళ్ల ప్రయాణ వేళల్లో మార్పులు చేసింది. ఈ కొత్త వేళలు ఫిబ్రవరి 15 నుంచి అమల్లోకి వస్తాయి. విశాఖపట్నం-లింగంపల్లి (12806) రైలు ఉదయం 6.20కి బయల్దేరి రాత్రి 7.15కి లింగంపల్లి చేరుకుంటుంది. లింగంపల్లి-విశాఖపట్నం (12805) రైలు ఉదయం 6.55కి బయల్దేరి రాత్రి 7.50కి విశాఖపట్నం చేరుకుంటుంది. సంక్రాంతి రద్దీ నేపథ్యంలో కొన్ని వీక్లీ రైళ్లను మరికొన్ని వారాలు పొడిగించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు



**బుచ్చయ్యపేట, పతాకం న్యూస్:** ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలిని ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు అన్నారు. శనివారం వడ్డాది గ్రామము లో రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని చోడవరం శాసనసభ్యులు గౌరవనీయులు కెఎస్ఎన్ఎస్ రాజు, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ లు కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమనికి పెద్ద పేట వేస్తూ రైతులకు ఏళ్ల వేళల అందుబాటులో ఉంటుందని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే వడ్డాది ఎస్సీ కాలనీ లో నిర్మిస్తున్న రామాలయం ను సందర్శించారు. ఈ కార్యక్రమం లో తమరాన దాసు, కూటమి నాయకులు దొండా సన్యాసిరావు, వీర్ల సురేష్, దొండా గిరిబాబు, పంచాయితీ ఈఓ లవరాజు తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం గ్రామదేవత మరిడి మహాలక్ష్మి అమ్మవారి జాతర ఏర్పాట్లకు శ్రీకారం



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** నర్సీపట్నం గ్రామదేవత శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవాన్ని ఈసారి అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఆలయ ఆవరణలో జరిగిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో సభాస్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. సమావేశంలో మాట్లాడుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వచ్చే ఏప్రిల్ 1వ తేదీ (పౌర్ణమి) నాడు జాతర నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. నర్సీపట్నం పట్టణానికి గుర్తింపుగా మారిన ఈ మహోత్సవానికి దేశ విదేశాల్లో ఉన్న స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని పేర్కొన్నారు. జాతరకు ఇంకా మూడు నెలల వ్యవధి ఉండడంతో, ఇప్పటి నుంచే ఆలయ అభివృద్ధి పనులు, పెయింటింగ్ పనులు, మరమ్మతులు వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆర్ అండ్ బి, ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపాలిటీ, పోలీస్ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఈ పవిత్ర వేడుకలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని స్పీకర్ పిలుపునిచ్చారు. సమీక్షా సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, టిడిపి పట్టణ కార్యదర్శి లాలం మురళీ కృష్ణ, కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రుత్తల కృష్ణ, దుర్గా మల్లేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ నాగేంద్ర రాజు, నూకాంబిక ఆలయ కమిటీ చైర్మన్ కొర్రోపోలు శ్రీనివాస్, టిడిపి కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు, మాజీ కౌన్సిలర్లు, గ్రామ పెద్దలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శరభవరం మరియు కొంతలం గ్రామాల్లో ఆర్డీఎస్ ప్లస్ ప్లెస్ ప్రయోగం



**రోలుగుంట, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం డివిజన్ రోలుగుంట మండలం శరభవరం, కొంతలం గ్రామంలో 0.20 సెంట్లు విస్తీర్ణం లో ఆర్ డి ఎస్ ప్లస్ ప్రయోగం చెయ్యడం జరిగింది. శరభవరం గ్రామంలో ఓల్డ్ ఐసిఆర్‌పిఎస్ అయిన 1.చందనాడ సాయి లక్ష్మి 2.బొబ్బిలి సాంబమూర్తి కొంతలం గ్రామంలో 3. టి ఐ సి ఆర్ పి- కేశరపూడి శివ పొలంలో ఈ ప్రయోగం చెయ్యడం జరిగింది. 20 సెంట్లు మడికి ఆర్డిఎస్ ప్లస్ ప్రయోగం కావలసిన విత్తన మోతాదు ప్రధాన పంట : మినుములు లేదా పెసర -2 కేజీలు అసోషీయేటెడ్ పంటలు : 1.ఆముదం- 1 కేజీ 2.కంది- 2 కేజీలు 3.సజ్జలు- 500 గ్రాములు 4.అలసంద / బొబ్బర అనుములు- 500 గ్రాములు 5.గోరు చిక్కుడు- 250 గ్రాములు.బయో డైవర్సిటీ పంటలు 1.గోంగూర-500 గ్రాములు 2.కట్టే జానుము-500 గ్రాములు3.తోట కూర -100 గ్రాములు 4.ముల్లంగి-100 గ్రాములు 5.బెండ-100 గ్రాములు 6.కొర్రలు-250 గ్రాములు 7.ఆవాలు-50 గ్రాములు 8.పాలకూర -100 గ్రాములు.సరి హద్దు పంటలు 1.బీర -100 గ్రాములు 2.ఆనభ -50 గ్రాములు ఈ రకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన వారు రీజనల్ కో ఆర్డినేటర్ గిరీష్ హాజరైనారు. మరియు నర్సీపట్నం డివిజన్.ఎం టి నాగేశ్వరరావు, ఎఫ్ఎం టి నిర్మల, ఐ సి ఆర్ పి ఎస్ హాజరైనారు. ఈ విధంగా ప్రతి క్యాడర్ ఫీల్డ్ లో వెయ్యాలని గిరీష్ సార్ తెలియజేసారు.

## కితలోవ గ్రామంలో కరెంట్ కష్టాలు




**కొయ్యూరు, పతాకం న్యూస్:** అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం, కొమ్మిక పంచాయతీ పరిదిలోగల కితలోవ గ్రామానికి గత 7 రోజులుగా కరెంటు లేదని, సంబంధిత శాఖ సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవటం లేదని కిటలోవ గ్రామ ప్రజలు అన్నారు, ఉన్నత అధికారులు సమస్యను పరిగణలోకి తీసుకోని కరెంటు సమస్యను వెంటనే పరిష్కరించాలని పత్రిక ముఖంగా తెలియజేసారు. ఈ సందర్భంగా కితలోవ వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న దేవన్ రెడ్డి



**గాజువాక, పతాకం న్యూస్:** గాజువాక జోన్ 87వ వార్డు కణితి కోలనీ లో శ్రీ గౌరీ పరమేశ్వరుల పండుగ అనుపు కార్యక్రమం లో శనివారం పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న వైస్సార్సీపీ గాజువాక సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి. 87వ వార్డు వైస్సార్సీపీ ప్రెసిడెంట్ బొడ్డ గోవింద్, బి. సి. సెల్. జనరల్ సెక్రటరీ ఎన్నేటి రమణ, గాజువాక బీసీ సెల్ అధ్యక్షులు చిత్రాడ వెంకటరమణ, 76వ వార్డు వార్డు పరిశీలకులు ముద్దపు దామోదరావు, వాణిజ్య విభాగం సెక్రటరీ దుగ్గపు దానప్పలు, బొడ్డ సన్యాసిరావు, గౌరీ సంఘము నాయకులు కాండ్రేగుల కనకలక్ష్మి, ఆడారి శ్రీను, అతికముశెట్టి రవి, యస్. పెంటరావు, మళ్ళ రాము, శరగడము శ్రీను, అతికాముశెట్టి శ్రీను, ఆళ్ల కేశవ ,నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు పెంచాలని అంగన్వాడీల ఆందోళన




**అనకాపల్లి, పతాకం న్యూస్:** అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ జిల్లా కేంద్రం అనకాపల్లి కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున అంగన్వాడీలు పొట్టేత్తి వేలాదిగా తరలివచ్చి భారీ ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు హాజరై మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదని, అంగన్వాడీలకి వేతనాల పెంపు, సమస్యల పరిష్కారం చేయాలని 2023 డిశెంబర్ 42 రోజుల పాటు సమ్మె సందర్భంగా జూలై 2024 న అంగన్వాడీల వేతనాలు పెంచుతామని, ఇతర సమస్యలు పరిష్కారం చేస్తామని మినిట్స్ ఇచ్చారని అయినా నేటి వరకు వేతనాలు పెంచలేదనీ అన్నారు. కష్టపడుతున్న కార్మికులకు వేతనాలు ఇవ్వటానికి చేతులు రాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలను ధారా దత్తం చేస్తున్నారన్నారు. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు ఇవ్వని ప్రభుత్వం బడా కార్పొరేట్లకు భూములు, వనరులను కారు చౌకగా కట్టబడుతుందని అన్నారు. దేశంలో లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులను విడిచి పెట్టుబడిదారులకు ఊడిగం చేయటానికి బిజెపి, తెలుగుదేశం కూటమి ప్రభుత్వం పన్నాగం పన్నిందని అన్నారు. ఈ లేబర్ కోడ్స్, కార్మిక వ్యతిరేక విధానాలు, అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని ఈనెల 31న జరుగుతున్న సిఐటియు అఖిలభారత సమావేశాలలో చర్చించనున్నామని ఫిబ్రవరి నెలలో దేశవ్యాప్త సమ్మె కూడా సన్నద్ధం అవుతున్నామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శంకర్రావు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నాగశేషు మాట్లాడుతూ అంగన్వాడీలకు గత ఐదు సంవత్సరాలుగా వేతనాలు పెరగలేదని 42 రోజులు సమ్మె సందర్భంగా సమ్మె శిబిరాలకు తెలుగుదేశం నాయకులు వచ్చి మేము అధికారంలోకి రాగానే అంగన్వాడీల సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని నేటి ఉపముఖ్యమంత్రి నారా లోకేష్ వాగ్దానం చేశారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్న నేటికీ వేతనాలు పెంపు పై మాట్లాడటం లేదని, అంగన్వాడీలకు నష్టం కలిగించే చర్యలు చేపడుతున్నారని, ఫ్రీ స్కూలు జరగకుండా ఆన్లైన్ పనులు ఒత్తిడి చేస్తున్నారని ప్రైవేటు స్కూళ్లకు అనుమతి లేకపోయినా ఫ్రీ స్కూల్ నడుపుతున్నారని దీనివల్ల అంగన్వాడి సెంటర్లో పిల్లల సంఖ్య తగ్గిపోతుందని కావున అంగన్వాడి సెంటర్ల పిల్లలకు అమ్మవడి వర్తింపజేసి యూనిఫామ్ ఇవ్వాలని సాయంత్రం పిల్లలకు స్నాక్స్ ఇవ్వాలని, తక్షణమే అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని లేనియెడల గత ప్రభుత్వానికి జరిగినట్లే ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి అంగన్వాడీలు చెబుతారని, వేసవి సెలవుల్లో అంగన్వాడీ వర్కర్లకు హెల్పర్లకు ఒకేసారి సెలవులు ఇవ్వాలని సూపర్వైజర్ల ప్రమోషన్లు వెంటనే భర్తీ చేయాలని, పిల్లలకు ఇచ్చే మెనూ పరిమాణాన్ని పెంచాలని భవిష్యత్తు పోరాటానికి అంగన్వాడీలందరూ సిద్ధం కావాలని అన్నారు. గ్రాట్యుటి అమలు కోసం గైడ్లైన్స్ వెంటనే విడుదల చేయాలని, హెల్పర్లకు ప్రమోషన్లు కల్పించాలని, ప్రీస్కూల్ను బలోపేతం చేయాలని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోవడం అత్యంత దుర్మార్గమని ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబులు ఇచ్చిన హామీని అమలు చేయాలని వారి డిమాండ్ చేశారు. ఈ భారీ ధర్నా కు అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి. దుర్గారాణి అధ్యక్షత వహించగా సిఐటియు రాష్ట్ర నాయకులు ఎం. జగ్గునాయుడు, జిల్లా అధ్యక్షులు వివి. శ్రీనివాసరావు అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి. కుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ శేషు, కోశాధికారి రమణమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు వరలక్ష్మి, రామలక్ష్మి, సత్యవేణి, మంగ, సామ్రాజ్యం, మహాలక్ష్మి, తనుజ, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ సంక్షేమ పరిషత్ గ్రామ కమిటీ ఎన్నిక



**అడ్డతీగల, పతాకం న్యూస్ :** అడ్డతీగల మండలం పెద్దమున కనగడ్డ గ్రామంలో పరిశీక సుబ్బారావు గారి ఆధ్వర్యంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ గ్రామ కమిటీ ఎన్నిక జరిగిందని అధ్యక్షులుగా కోటం చిన్నిబాబు, మహిళ అధ్యక్షురాలుగా కూడబాల శ్యామల, సెక్రటరీగా శారపు బాపూజీ, ఉపాధ్యక్షులుగా తాటి రవికుమార్, సహాయక కార్యదర్శులుగా చిక్కం ప్రవీణ్ కుమార్, శారపు అశోక్ కుమార్, శారపు ప్రసన్న కుమార్, శారపు దావీదు ఎన్నికయారని "ఆదివాసీ సంక్షేమ పరిషత్"(274/16) అల్లూరి జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నిక అయిన కమిటీ సభ్యులు అందరు సంఘా నియమాలకు కట్టుబడి ఉంటూ ఏజెన్సీ చట్టాలు హక్కులు కాపాడుకోవాలి అని చట్ట ఉల్లాంఘనకు పాల్పడే వారిపై కేసులు పెట్టాలని అన్నారు. మా ఊళ్ళో మా రాజ్యం అమలు జరిగే వరకు అనునిత్యం శ్రమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శారపు పాపారావు, శారపు చిన్నబ్బాయి దొర, శారపు బాలుదొర, పరిశీక సంఖరమ్మ, శారపు కాసులమ్మ, తాటి చిన్నారావు, శారపు అబ్బులు దొర తదితరులు పాల్గొన్నారు

## కశింకోటలో సమ్మెబాట పట్టిన పంచాయతీ కార్మికులు

**కశింకోట, పతాకం న్యూస్:** మండల కేంద్రం కశింకోట లో ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో శనివారం పారిశుధ్య కార్మికులు సమ్మె చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కార్మికులు ఐదవ నెల నడుస్తున్న బకాయి వేతనాలు ఇప్పటి అందలేదని, ఈ సమస్యపై పంచాయతీ ఈవోఆర్డి, సెక్రటరీలకు సెప్టెంబర్ 12వ తేదీన సమ్మె చేసే పరిస్థితి రాకుండా వేతనాలు ఇవ్వాలని ముందస్తు సమ్మె నోటీసును ఇవ్వడం జరిగింది. ఇదే పరిస్థితి కొనసాగడం వలన విధి లేని పరిస్థితుల్లో సమ్మెబాట పట్టాల్సి వచ్చిందని అన్నారు. నాలుగు నెలల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని, విధినిర్వహణలో ప్రభుత్వం సరఫరా చేసిన రక్షణ పరికరాలు, పనిముట్లు, యూనిఫారం ఇవ్వాలని, పి.ఎఫ్, ఈఎస్ఐ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ప్రతినెల సకాలంలో ఐదవ తేదీ లోగా వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## మెడికల్ కళాశాలలు పిపిపి విధానంతో కార్పొరేట్లకు కట్టబెడితే సహించం



**కొయ్యూరు, పతాకం న్యూస్:** అల్లూరి జిల్లా,సిపిఐ పార్టీ జిల్లా సమితి సమావేశం మోదకొండమ్మ గుడి వద్ద సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ(కొయ్యూరు)అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ పార్టీ జాతీయ సమితి నాయకులు జెవి.సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పి పి పి పేరుతో ప్రైవేటు కంపెనీల కార్పొరేట్లకు అప్పచెప్పితే సహించబోమని,పి పి పి పేరుతో జరుగుతున్న ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ ప్రాంతంలో ఖనిజ సంపద దోచుకొని పోవడానికి మావోయిస్టుల పేరుతో అమాయక ఆదివాసులను చంపుతున్నారని,మావోయిస్టు అగ్రనేత హిడ్మాను కూడా పట్టుకొని హత్య చేశారని ఇది కేవలం ఆదివాసి ప్రాంతం అడవులన్నీ అంబానీ,అదానికి కట్టబెట్టడం కోసమే ఇలాంటి హత్యలు కొనసాగిస్తున్నారశ్రీవప్త్రశ్రీని,ఈ దేశంలో నిరుద్యోగ సమస్య,పేదవాడికి విద్య వైద్యం అందించాలని ఒక డెడ్ లైన్ పేరుతో ప్రభుత్వ పాలన సాగిస్తే మంచిది తప్ప ఆదివాసులను,అడవుల నుండి గెంటివేయాలనే కుటిల ప్రయత్నాలు మానుకోవాలననే ఏ ప్రభుత్వమైనా ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి నాయకులు బాలేంపల్లి వెంకటరమణ, సిపిఐ సీనియర్ నాయకులు పోతురాజు, కుంజ రామ్మోహన్, కూడా రాధాక ృష?, కుమార్,సింహాచలం,రాజు బాబు,అమర్. వివిధ మండలాల నుండి పాల్గొన్న సిపిఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## త్వరలో రూ.36 కోట్లతో జిల్లా కేంద్ర గ్రంధాలయ భవనం నిర్మాణం



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** రూ.36 కోట్లతో ఫిబ్రవరి రెండో వారంలో విశాఖపట్నం మహారా ణిపేటలో జిల్లా కేంద్ర గ్రంథాలయం భవనాల నిర్మాణాలకు శంఖుస్థాపన జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ఎ.కృష్ణమోహన్ తెలియజేశారు. విశాఖపట్నం డాబా గార్డెన్స్ దగ్గర గల అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ జిల్లా గ్రంథాలయ సంస్థల పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర గ్రంథాలయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, గ్రంథాలయాలకు పూర్వ వైభవం రావాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు ప్రజల భాగస్వామ్యం లేకుండా గ్రంథాలయాల అభివృద్ధి సాధ్యం కాదన్నారు, గ్రంథాలయాలను విస్మరించిన రోజున సమాజం నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రంథాలయ సెస్ నేరుగా జమ అయ్యేలా సాఫ్ట్వేర్ ను పంచాయితీ లనుండి అమలు జరిగేలా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే సిబ్బంది వర్క్ కల్చర్ ను పెంచుకోవాలన్నారు. ఈ కాలంలో మంగళగిరి లైబ్రరీతో పాటు 188 లైబ్రరీలను ఆధునీకరిస్తామన్నారు. సదస్సు ప్రారంభంలో పెన్షనర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగులకు 010 పద్దు కింద జీతాలు, పెన్షన్లు ఇవ్వాలని, లైబ్రరీ సెస్సు నేరుగా గ్రంధాలయాలకు జమ అయ్యే విధంగా సహకరించాలని, మూతపడిన గ్రంథాలయాలను తెరిపించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పౌర గ్రంథాలయ శాఖ ఉప సంచాలకులు షేక్ పీర్ అహ్మద్, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ సభ్యులు ప్రొ.కె. సోమశేఖర రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శులు, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.వి. సుబ్బారెడ్డి, ఆంధ్ర యూనివర్సిటీ లైబ్రేరియన్ వి.ధనరాజు, పౌర గ్రంథాలయాల సేవా సమితి అధ్యక్షుడు బి ఎల్ నారాయణ, విశ్రాంత ఆడిట్ అధికారి బి. కృష్ణారావు తదితరులు మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి 200 మంది పైగా గ్రంథాలయాల ఉద్యోగులు, పెన్షనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 70 సంవత్సరాలు నిండిన పెన్షనర్లను డైరెక్టర్ చేతుల మీదుగా సన్మానించారు.

## శ్రీ భూ సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ



**గాజువాక, పతాకం న్యూస్:** జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో భానోజి తోట వాస్తవ్యులు కృషా?రావు, శ్రీదేవి, లీలా మాధవి, లీల మనోహర్, కల్పవల్లి వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయంతో శనివారం అన్న ప్రసాదం వితరణ జరిగినది. ముఖ్య అతిథులు చేతులు మీదుగా అన్న ప్రసాదం వితరణ జరిగినది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామిని కొలిచిన వారికి కోరిన కోరికలు ఏడు వారాలు స్వామివారి దీక్షలు చేసి స్వామి వారి దీక్ష చేసినవారికి స్వామివారి నిదర్శనం ఉంటుందని అన్నారు. ఉత్తరాంధ్ర గాజువాక నియోజకవర్గంలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయం ఇది ఒక్కటే. స్వామివారిని ఏడు వారాలు దీక్ష పూని స్వామి వారిని నిష్టగా పూజలు చేసే దీక్ష విరమించుకొని మనసులో కోరికలు ఏమైతే ఉన్న స్వామి వారికి చెప్పుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఆలయ ప్రధాన అర్చకులు భాస్కరాచార్యులు స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈనెల 16వ తేదీ నుండి ధనుర్మాసం ప్రారంభం కావున 16వ తేదీ మంగళవారం ఉదయం తొమ్మిది గంటల నుండి సుదర్శన నరసింహ హోమం నిర్వహించబడును అని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెంటకోట రాజు,గౌరుసు రామలక్ష్మి, సంమింగి గోవిందా, సమ్మిడి ఆనంద్,పద్మ , సావిత్రమ్మ, నాగమణి,కాంతమ్మ, చిన్నములు, మంగమ్మ, చిట్టమ్మ, ధనలక్ష్మి, భాగ్య, ఉషారాణి మరియు ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ పోషకులు, ఆలయానికి ఆర్థికంగా సహాయం చేసిన భక్తులందరూ పాల్గొన్నారు.

## తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ గ్రామీణ ఉపాధి పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపీడీవోకు వినతి పత్రం



**రోలుగుంట, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ స్థానిక ఎంపీడీవో నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. వారి డిమాండ్లు వివరిస్తూ 14 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు తక్కువ జీతం (6745) అందుతుందని, ఉద్యోగ భద్రత లేదని, రాజకీయ నాయకుల వేధింపులు అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే వారి డిమాండ్లను తెలుపుతూ మండేస్ విధానం తొలగించి మండల స్థాయి బదిలీ విధానం కల్పించాలన్నారు, ఎన్ఎంఎంఎస్ గోపాలన సర్దిద్దాలని కనీస వేతనం 26000 చెల్లించాలన్నారు. విధి నిర్వహణలో అంగవైకల్యం, ప్రమాదవశాత్తు మరణిస్తే 25 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, విధి నిర్వహణలో మరణించిన వ్యక్తి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అర్హత, అనుభవం కలిగిన ఫీల్డ్ అసిస్టెంట్లకు పదోన్నతులు కలిగించాలని, భువన్ యాప్, ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్ సమస్యలను పరిష్కరించాలని, కూలీలకు బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించి తమ కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## తెదేపాలోకి క్యూ కట్టిన వేములకొండ పంచాయతీ వైకాపా నేతలు, కార్యకర్తలు



**రంపచోడవరం, పతాకం న్యూస్:** తెదేపా సిద్ధాంతాలు నచ్చి పార్టీలోకి వచ్చే ప్రతీ ఒక్కరిని పార్టీలోకి ఆహ్వానం అందిస్తామని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. రంపచోడవరం మండలంలోని సోకులగూడెం గ్రామంలో వేములకొండ పంచాయితీ నుండి 200 మంది వైకాపాను వీడి శుక్రవారం ఆమె ఆధ్వర్యంలో తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. తెదేపా పార్టీలోకి వచ్చిన వారిని పార్టీ నియోజకవర్గం పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస యాదవ్ ఆహ్వానించారు. వలల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 200 మంది వైకాపా ను వీడి తెదేపా తీర్థము స్వీకరించారు. తెదేపా లో చేరిన వారిలో వార్డు మెంబర్లు కడబాల రామారావు, తీగల చిన్నయ్య, సుంట్రూ చిన్నయ్య, సుంట్రూ అన్నరావు, వలల లక్ష్మి, వలల వెంకటేశ్వర్లు, వలల లక్ష్మి, మరియు తీగల సత్యవతి, తీగల థామస్, ముఖ్య కార్యకర్తలు నర్రి ఆదమ్మ, తీగల కృష?కుమారి, కాలేపు నాగమణి, బేలెం నాగమణి, ఎస్.రాజమణి, ఎస్.భాను, ఎస్. దుర్గ, భద్రమ్మ, ఎస్.చెంచయ్య, తీగల రాజలింగం, నేసిక రాజశేఖర్, అనంతలక్ష్మి,. తీగల నాగలక్ష్మి, సాయి కిరణ్, దుర్గ, కాలేపు విజయ్ కుమార్,. సుంట్రూ రాజారావు వలల చిన్నరావు, కారం గోపాల్ కృష?, ఎస్. వీరబాబు, సంధ్య, నెరం కాంతం, అన్నిక చిత్తబ్బాయి, ఎస్. ప్రకాశరావు, నెరం రామారావు, నాగమణి, ఇలా సుమారు 200 మంది తెదేపాలో చేరారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీ విజయ దంకా మోగించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో మంచి నాయకత్వ లక్షణాలు ఉన్న వారికి సమర్థులకు అవకాశం కల్పించి గెలిపించుకోవాలని సూచించారు. జాయిన్ అయిన కార్యకర్తల అభీష్టం మేరకు పని చేస్తానని ఆమె భరోసా కల్పించారు. అలాగే యువత కు ఆమె చేతుల మీదుగా 15 వాలీబాల్ కిట్లు అందజేశారు. యువత అసాంఘీక కార్యక్రమల జోలికి వెళ్లకుండా మంచి మార్గంలో నడిచి ఉజ్వల భవిష్యత్తు సాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొల్లుబోయిన శ్రీనివాస యాదవ్, రంపచోడవరం మండల పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంతమోహన్, నియోజకవర్గం ఎస్టీ విభాగం అధ్యక్షులు పండా బాబీ చెల్లన్నదొర, క్లస్టర్ ఇంచార్జి కారం సింహాచలం, సీతపల్లి దేవస్థానం చైర్మన్ కుంజం బాపన్న దొర, ప్రధాన కార్యదర్శి కోసు నాగన్నదొర, గొట్లగూడెం ఎంపీటీసీ కూర రవణమ్మ, సర్పంచ్ వంతల అచ్చియమ్మ, మాజీ ఎంపీటీసీ కంగల మనోహర్, మాజీ మండలం పార్టీ అధ్యక్షులు సురేష్, యూనిట్ ఇంచార్జి బుడ్డిగ రాజేంద్ర వర ప్రసాద్, మాజీ సర్పంచ్ నిరంజనీదేవి, సొసైటీ డైరెక్టర్ గణపతి, సీతపల్లి దేవస్థానం మెంబర్ సిద్ధా వెంకన్న దొర, తెదేపా సీనియర్ నాయకులు గణజాల తాతారావు, రంప పంచాయతీ అధ్యక్షులు కొమరం బుచ్చిరాజు, రాజవొమ్మంగి మండల పార్టీ కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్, మండల వ్యవసాయశాఖ అధికారి కె. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## 2027 జూన్ 26 నుంచి గోదావరి పుష్కరాలు



**అమరావతి, పతాకం న్యూస్:** గోదావరి పుష్కరాలు -2027 జూన్ 26నుంచి జూలై 7వరకు (12రోజులు) జరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు రెవెన్యూ(ఎండోమెంట్స్) శాఖ జీఓ ఆర్‌టి నెంబరు 1575ను విడుదల చేసింది. తిరుమల తిరుపతి దేవస్థానాల ఆస్థాన సిద్ధాంతి తంగిరాల వెంకట కృష్ణ పూర్ణప్రసాద్ అభిప్రాయాలను పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో తెలిపారు. పుష్కరాల తేదీలను అన్ని శాఖలు, దేవస్థానాలు, జిల్లా యంత్రాంగం పరిగణలోకి తీసుకుని, అవసరమైన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు.

## ఇండిగో వైఫల్యంపై స్వతంత్ర నిపుణుడితో సమీక్ష




**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** స్వతంత్ర నిపుణుడితో సమీక్ష నిర్వహించేందుకు, పెద్ద సంఖ్యలో విమానాల అంతరాయానికి మూల కారణాన్ని విశ్లేషించేందుకు గానూ కెప్టెన్ జాన్ ఇల్సన్ నేతృత్వంలో చీఫ్ ఏవియేషన్ అడ్వైజర్స్ ఎల్‌ఎల్‌సి నియామకానికి ఇండిగో బోర్డు ఆమోదించింది. ఎఫ్‌ఎఎ, ఐసిఎఓ, ఐఎటిఎ, ప్రధాన అంతర్జాతీయ విమానయాన సంస్థల్లో నాలుగు దశాబ్దాల పాటు పనిచేసిన అనుభవం కెప్టెన్‌కు వుందని పత్రికా ప్రకటన పేర్కొంది. ఇటీవలి వైఫల్యానికి మూల కారణాన్నికనుగొనడంతో పాటూ మెరుగుదలకు గల అవకాశాలను అన్వేషించడం కూడా లక్ష్యంగా వుందని ఆ ప్రకటన పేర్కొంది. ఇండిగో బోర్డు ఏర్పాటు చేసిన సంక్షోభ నివారణ గ్రూపు (సిఎంజి) చేసిన సిఫార్సు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయంలో స్వతంత్ర నిపుణునితో సమీక్ష జరపడమే మంచిదనే అభిప్రాయానికి సిఎంజి వచ్చింది. అందుకు అనుగుణంగానే బోర్డు ఆమోదం తెలిపింది.

## చలికి గడ్డకట్టుకుపోతున్న తెలంగాణ!



**హైదరాబాద్, పతాకం న్యూస్:** తెలంగాణ రాష్ట్రం చలి గుప్పిట్లో చిక్కుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో పడిపోతుండటంతో ప్రజలు గజగజ వణికిపోతున్నారు. రాత్రి సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో అత్యల్పంగా 5.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. సాయంత్రం 5 గంటల నుంచే చలి ప్రభావం మొదలై ఉదయం 8 గంటలు దాటినా కొనసాగుతుండటంతో జనజీవనంపై ప్రభావం పడుతోంది. రాజధాని హైదరాబాద్‌లోనూ చలి తీవ్రత అధికంగా ఉంది. ఏడేళ్ల తర్వాత నగరంలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శనివారం ఉదయం శేరిలింగంపల్లి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రాంతాల్లో 6.3 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయినట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. మౌలాలిలో 7.1, రాజేంద్రనగర్‌లో 7.7, గచ్చిబౌలిలో 9.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలోని 28 జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 9.8 డిగ్రీల కంటే తక్కువగా నమోదయ్యాయంటే చలి తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే 2014లో కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో నమోదైన 1.8 డిగ్రీల రికార్డు స్థాయికి ఉష్ణోగ్రతలు చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. రాబోయే మూడు, నాలుగు రోజులు ఇదే పరిస్థితి కొనసాగుతుందని, ఈ నెల 18 నుంచి 22 మధ్య రాత్రి ఉష్ణోగ్రతలు మరింత పడిపోవచ్చని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. చలికి తోడు ఉదయం వేళల్లో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## యువతకు ఉపాధి కల్పించడమే రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా లక్ష్యం



**గాజువాక, పతాకం న్యూస్:** ప్రతిభవంతులైన నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయం. గాజువాక శాసనసభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సౌజన్యంతో జరిగిన మెగా జాబ్ మేళాలో వెయ్యి మంది వరకు ఉపాధి అవకాశాలు పొందిన వారికి అభినందనలు తెలియజేస్తూ మెగా జాబ్ మేళా విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి గాజువాక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం జరిపి ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధాంత లక్ష్మి, 65వ వార్డు టిడిపి అధ్యక్షులు రట్టి వాసు, గాజువాక నియోజకవర్గం టిడిపి నాయకులు మొలకపల్లి పెంటయ్య, బుట్ట ప్రకాష్, శ్రీనివాస్ పట్నాయక్, వియ్యపు అప్పలరాజు, గంగరాజు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# సగటున 50 రోజులే ఉపాధి



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** దేశంలోని పేదరికం నిర్మూలన, వలసలను అరికట్టడమే లక్ష్యంగా తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకాన్ని మోడీ సర్కార్ నిర్వీర్యం చేస్తోంది. దీని అమలు లోపభూయిష్టంగా ఉందని అధికారిక లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. ఒకపక్క బడ్జెట్ కేటాయింపుల్లో కోత, మరోవైపు ఆధార్ అనుసంధానం, ముఖ హాజరు (ఫేస్ అటెండెన్స్) వంటి చర్యల అమలుతో లక్షల మందిని ఉపాధి హామీ పథకానికి దూరం చేసింది. తాజాగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన వివరాలు ఉపాధి హామీ పథకం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం స్పష్టం అవుతుంది. దేశంలో ఉపాధి హామీ కింద సగటున 50 రోజులు మాత్రమే ఉపాధి కల్పించారు. దీంతో ఉపాధి హామీ పట్ల ప్రభుత్వం వైఖరి మరోసారి స్పష్టం అయింది. వాస్తవానికి ఈ పథకం కింద ఏడాదికి వంద రోజుల పాటు ఉపాధి కల్పించాల్సి ఉంది. కానీ మోడీ ప్రభుత్వం గత ఐదేళ్లుగా సగటున 50 రోజుల మాత్రమే ఉపాధి కల్పించింది. శుక్రవారం రాజ్యసభలో ఒక ప్రశ్నకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎస్) కింద గత ఐదేళ్లలో సగటున ప్రతి ఇంటికి 50.35 రోజుల ఉపాధి కల్పించినట్లు తెలిపారు. 2024-25లో ప్రతి కుటుంబానికి సగటున 50.24 పని దినాలు కల్పించారు. 2023-24లో ప్రతి కుటుంబానికి సగటున 52.07 రోజుల పని దినాలు, 2022-23లో ప్రతి కుటుంబానికి సగటున 47.84 రోజుల పని దినాలు, 2021-22లో ప్రతి కుటుంబానికి 50.07 రోజుల పని దినాలు, 2020-21లో ప్రతి కుటుంబానికి 51.54 రోజుల పని దినాలు కల్పించినట్లు తెలిపారు. గత ఐదేళ్లలో ప్రతి కుటుంబానికి సగటున 50.35 రోజుల పని దినాలు కల్పించినట్లు మంత్రి కమలేష్ పాశ్వాన్ తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలపై ఉందని తెలిపారు. చట్టంలోని నిబంధనలకు కట్టుబడి ఉండేలా, డిమాండ్‌కు అనుగుణంగా సకాలంలో ఉపాధిని కల్పించడం, అమలును మంత్రిత్వ శాఖ రాష్ట్రాలు, కేంద్ర పాలి త ప్రాంతాలతో క్రమం తప్పకుండా సమీక్షిస్తుందని అన్నారు.

2019-20, 2024-25 మధ్యకాలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి దేశవ్యాప్తంగా 4.57 కోట్ల జాబ్ కార్డులను తొలగించామని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ లోక్‌సభకు తెలియజేశారు.

అదే కాలంలో 6.54 కోట్ల కొత్త జాబ్ కార్డులను చేర్చడం జరిగిందని ఆయన చెప్పారు. బీహార్‌లో అత్యధికంగా 1.04 కోట్ల జాబ్ కార్డులను తొలగిం చారు. ఇతర రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలన్నింటిలోనూ కలిపి తొలగించిన జాబ్ కార్డుల కంటే ఒక్క బీహార్‌లో తొలగించిన కార్డుల సంఖ్యే అధికంగా ఉంది. 2022-23, 2023-24లో ఆ రాష్ట్రంలో ఏకంగా 79.82 లక్షల కార్డులను తీసేశారు.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎ) పేరు మార్చడానికి, పని దినాల సంఖ్యను పెంచడానికి ఉద్దేశించిన బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పథకాన్ని ఇప్పుడు 'పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజన'గా పేరు మార్చనున్నారు. పని దినాల సంఖ్యను ప్రస్తుతం ఉన్న 100 రోజుల నుండి 125 రోజులకు పెంచనున్నారు.

# ఉచిత విద్య కోసం ఉద్యమం: జస్టిస్ చంద్రు పిలుపు

**తిరుపతి, పతాకం న్యూస్:** 'భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తోంది. అన్నీ వ్యవస్థలను బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ ధ్వంసం చేస్తున్నాయి' అని మద్రాస్ హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ కె.చంద్రు అన్నారు. తిరుపతి కచ్చపి ఆడిటోరియం వేదికగా ఎస్‌ఎఫ్‌ఐ 25వ రాష్ట్ర మహాసభ ప్రతినిధుల సభ ప్రారంభమయ్యింది. ఎస్‌ఎఫ్‌ఐ జెండాను రాష్ట్ర అధ్యక్షులు పి.రామ్మోహన్ ఆవిష్కరించారు. అనంతరం కె.చంద్రు మాట్లాడుతూ దేశ అభ్యున్నతికి బిజెపి ఏమాత్రమూ కృషి చేయడం లేదని, కేవలం సంపన్నుల కోసమే దేశాన్ని పాలిస్తుంది తప్ప, పేదల కోసం కాదని విమర్శించారు. 2004 నుంచి 2024 వరకూ రూ. 11,175 కోట్లు ఎన్నికల బాండ్ల రూపంలో బిజెపికి ఆదాయం వచ్చిందని, దేశంలో ఏ పార్టీకి ఇంత ఆదాయం రాలేదని గుర్తు చేశారు. బీహార్‌లో 65 లక్షల మంది ఓటర్లను తొలగించి అధికారంలోకి వచ్చిందని వివరించారు. గత ఎన్నికల్లో 400 సీట్లు సాధిస్తామని మాట్లాడిన బిజెపి 240 సీట్లకే పరిమితమైందని, చంద్రబాబు నాయుడు సహాయంతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో కొనసాగుతోందన్నారు. ఆత్మ నిర్భర్ పేరుతో కొత్త పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెబుతున్న మోడీ నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి పెద్ద పెద్ద కార్పొరేటర్లకు మేలు చేసేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దేశంలో ఉచిత విద్య అందడం లేదని, కేజీ నుంచి పీజీ వరకు కోట్లాది రూపాయలు డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తోందని వివరించారు. ఆర్‌ఎస్‌ఎస్ వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వీరసావర్కర్ విగ్రహం పెట్టడం, స్టాంప్‌ను విడుదల చేయడం సిగ్గుచేటన్నారు. ఉచిత విద్య కోసం ఎస్‌ఎఫ్‌ఐ మరింతగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ అఖిల భారత అధ్యక్షులు ఆదర్శ యం సాజి మాట్లాడుతూ.. విద్యావ్యవస్థను ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి కలిసి కాషాయీకరణ చేశాయని, సామాన్య, మధ్య తరగతి పిల్లలకు ఉచిత విద్య అందడం లేదన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా 89 వేల ప్రభుత్వ స్కూళ్లుమూతపడ్డాయని, బిజెపి పాలిత రాష్ట్రాల్లో 65 లక్షల మంది విద్యార్థులు స్కూలు మానేశారని గుర్తు చేశారు.




దేశంలో ఒక్క రూపాయికి చాక్లెట్ కూడా రాదని, అదానికి మాత్రం ఒక్క రూపాయికి ఎకరా భూమి ఇవ్వడం దారుణన్నారు. కేరళ రాష్ట్రంలో ఉచిత విద్యతో పాటు నాణ్యమైన నిపుణులతో విద్యను నేర్పిస్తున్నారని గుర్తు చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి కె. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎస్‌ఎఫ్‌ఐ అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం, ఉచిత విద్య కోసం, విద్యార్థుల సమస్యలపై నిరంతర పోరాటాలు చేసి అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేలా పోరాటం చేశామన్నారు. ఎస్‌వి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ.. సీతారాం ఏచూరిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. గోవింద ధామం అధ్యక్షులు టెంకాయల దామోదరం మాట్లాడుతూ విద్య వ్యవస్థ అభ్యున్నతి కోసమే ఎస్‌ఎఫ్‌ఐ పోరాడుతూ ఉంటుందని, వారి పోరాటానికి విద్యార్థుల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

# ఈసీ సంచలన నిర్ణయం.. బెంగాల్‌లో 58 లక్షల ఓట్లు తొలగింపు

**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా 58 లక్షలకు పైగా ఓట్లను ఎన్నికల సంఘం (ఈసీ) తొలగించడమే ఇందుకు ప్రధాన కారణం. శుక్రవారం నియోజకవర్గాల వారీగా తొలగించిన ఓటర్ల వివరాలను ఈసీ విడుదల చేసింది.

ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహిస్తున్న భవానీపూర్ నియోజకవర్గంలో 44,787 ఓట్లను జాబితా నుంచి తొలగించారు. అదే సమయంలో, ప్రతిపక్ష నేత సువేందు అధికారి నియోజకవర్గమైన నందిగ్రాంలో 10,599 ఓట్లను తొలగించారు. తృణమూల్ కాంగ్రెస్‌కు పట్టున్న చౌరింగీలో అత్యధికంగా 74,553 ఓట్లు, కోల్‌కతా పోర్టులో 63,730 ఓట్లు తొలగించారు. జిల్లాల




వారీగా చూస్తే, టీఎంసీకి కంచుకోటగా భావించే దక్షిణ 24 పరగణాల జిల్లాలో అత్యధికంగా 8,16,047 ఓట్లు గల్లంతయ్యాయి.

మరణాలు, ఓటర్లు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం, నకిలీ ఓట్లు ఉండటం వంటి కారణాలతో ఈ తొలగింపులు చేపట్టినట్లు ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ నెల 16న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు, ఆ తర్వాత పూర్తి వివరాలు వెల్లడవుతాయని తెలిపింది.

ఇదిలా ఉండగా, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పర్యవేక్షించేందుకు 8 రాష్ట్రాలకు ఎన్నికల సంఘం ప్రత్యేక పరిశీలకులను నియమించింది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, గుజరాత్ సహా ఎనిమిది రాష్ట్రాలకు 'స్పెషల్ రోల్ అబ్జర్వర్స్'ను నియమించినట్లు ప్రకటించింది. వీరు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో తుది జాబితా ప్రచురించే వరకు క్షేత్రస్థాయిలో పనిచేస్తూ, రాజకీయ పార్టీలతో సమన్వయం చేసుకుంటారు.

# నిద్రలేవగానే ఈ పనులు చేస్తున్నారా?

## ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయంటున్న నిపుణులు!

ఇప్పుడు అంతా బిజీబిజీ. కొంతమంది ఉదయం లేవగానే కాఫీ, టీ మాత్రమే తాగేసి సమయం లేదంటూ బ్రేక్‌ఫాస్ట్ తినకుండానే ఆఫీసుకి వెళ్తుంటారు. ఇలాంటి మరికొన్ని పనులు కూడా చేస్తూ ఉంటారు. ఇలా చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందంటున్నారు నిపుణులు. మరి, ఉదయం చేసే చిన్న చిన్న పొరపాట్లేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

కొందరు ఉదయం నిద్ర లేచేటప్పుడు వెల్లకిలా పడుకొని అదే పొజిషన్‌లో గబుక్కున లేచి కూర్చుంటారు. కానీ అలా లేవడం వల్ల బిగుసుకుపోయిన కండరాల్లో నొప్పి వచ్చే అవకాశం ఉంటుందని నిపుణులు చెబు తున్నారు. కాబట్టి, ఉదయం లేచేటప్పుడు కుడి పక్కకు తిరిగి నెమ్మదిగా లేవడం మంచి దంటున్నారు. ఆపై కాస్త అటూ ఇటూ కదలడం వల్ల రాత్రంతా నిశ్చలంగా ఉన్న శరీర భాగాలకు రక్తప్రసరణ మెరుగవుతుందని పేర్కొంటున్నారు. ఇదే రోజంతా మనల్ని ఉత్సాహంగా ఉంచుతుందని తెలియజేస్తున్నారు.

కొందరు ఉదయం త్వరగానే నిద్ర లేచినా ఆఫీసు టైం వరకు ఏదో ఒక పని చేస్తూ ఆఖరి క్షణాల్లో కంగారుగా రెడీ అవుతుంటారు. ఫలితంగా, మానసిక ఒత్తిడికి గురవుతుంటారని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, అలా జరగ కుండా.. ఆ రోజుకు కావాల్సిన కాయగూరలు తరుక్కోవడం, ఆఫీసుకి వేసుకునే డ్రెస్ తీసి పెట్టుకోవడం వంటి పనుల్ని ముందురోజు రాత్రే సిద్ధం చేసుకోవాలని సూచిస్తున్నారు. ఫలితంగా, మరుసటి రోజు ఉదయం ఎలాంటి టెన్షనూ లేకుండా ప్రశాంతంగా నిద్ర లేవడానికి, పనులు ముగించుకోవడానికి ఆస్కారం ఉంటుందని సలహా ఇస్తున్నారు. ఆఫీస్‌కు టైం అవుతోందని బ్రేక్‌ఫాస్ట్ తినడం కూడా మానేయడం వల్ల దీర్ఘకాలంలో రోగనిరోధక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపడంతోపాటు.. ఒబెసిటీ, డయా బెటిస్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందం టున్నారు. ఉదయం లేచిన దగ్గర నుంచి సమ యాన్ని సద్వినియోగం చేసుకుంటే బ్రేక్‌ఫాస్ట్‌కూ సమయం సరిపోతుందని సూచిస్తున్నారు. అల్పాహారం దాటవేయడం వల్ల నడుము చుట్టుకొలత, బాడీ మాస్ ఇండెక్స్ రెండింటిపైనా ప్రభావం చూపుతుందని ఓ అధ్యయనంలో పేర్కొంది.




చాలామంది ఉదయం లేవగానే మొబైల్ చెక్ చేసుకోవడం, కాల్స్ మాట్లాడడం, చాటింగ్ చేయడం లాంటివి చేస్తుంటారు. ఈ క్రమంలో ప్రతికూల సమాచారం కంట పడితే మూడ్ మొత్తం అప్‌సెట్ అవుతుందంటున్నారు నిపుణులు. ఇది కూడా ఆరోగ్యానికి మంచిది కాదని చెబుతున్నారు. కాబట్టి అత్యవసర కాల్స్, మెసేజెస్ చేసే పనులుంటే తప్ప, ఉదయం లేవగానే మొబైల్స్ జోలికి వెళ్లకపోవడం మంచిదని పేర్కొంటున్నారు. దీనికి బదులుగా ఉదయం లేవగానే కాసేపు పుస్తకం చదవడం అలవాటు చేసుకోవాలని సూచిస్తున్నారు. దీనివల్ల మనకు తెలియని ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోవచ్చని వివరిస్తున్నారు. ప్రతికూల విషయాలతో రోజును ప్రారంభించడం వల్ల మానసిక స్థితి, స ృజనాత్మకత, ఉత్పాదకత, ఆత్మవిశ్వాసం తగ్గుతాయని అధ్యయనం పేర్కొంది.

ఉదయాన్నే చేసే వ్యాయామం రోజంతటికీ కావాల్సిన శక్తిని, ఉత్సాహాన్ని అందిస్తుంది. అయితే ఇక్కడ ఒక విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలంటున్నారు నిపుణులు.

ఉదయం లేవగానే కొంతమంది అధిక బరువులెత్తడం, ఇతర కఠినమైన వ్యాయామాలు చేయడం వంటివి చేస్తుంటారని, ఇవి కండరాల ఆరోగ్యా నికి అంత మంచివి కావని చెబుతున్నారు. ఎందుకంటే రాత్రి నిద్రపోయే సమయంలో శరీరంలో పెద్దగా కదలికలు లేకపోవడంతో ఉదయం లేచే సమయానికి కండరాలు, ఎముకలు బిగుసుకుపోతాయని పేర్కొంటు న్నారు. కాబట్టి, వీటిని వెంటవెంటనే కదిలిం చడం, ఒకేసారి ఎక్కువ బరువులెత్తడం, కఠిన మైన వ్యాయామాలు చేయడం కాకుండా.. నెమ్మదిగా కదిలించే ప్రయత్నం చేయాలని తెలి యజేస్తున్నారు. ఇందుకోసం వ్యాయామానికి ముందు కాసేపు వార్మప్ చేయడం, యోగా, ధ్యానం వంటివి చేయడం మంచిదంటున్నారు. దీంతో కండరాలు రిలాక్సయ్యే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నారు. ఆపై అసలైన వ్యా యామ రొటీన్‌ని పాటించొచ్చని సూచిస్తున్నారు.

# చలికాలంలో సన్‌స్క్రీన్ వాడాలి



చలికాలంలో చర్మం పగలొద్దంటే హెవీ క్రీములు రాయాలనుకుంటారు కొందరు. ఎలాగూ చల్లగానే ఉంది కదా.. ఎస్‌పీఎఫ్‌తో పనేంటి? అంటారు ఇంకొందరు. వేడినీళ్లతో స్నానం చేస్తేనే చర్మం ప్రశాంతంగా ఉంటుంది అనుకుంటారు మరికొందరు. ఇలా ఎన్నెన్నో అనుకుంటూ.. ఏవేవో పాటిస్తూ ఉంటారు. అయితే.. వాటిలో చాలావరకూ అపోహలే అంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! ఉష్ణోగ్రతలు పడిపోయే కొద్దీ వాతావరణంలో తేమ తగ్గిపోతుంది. అందుకే చలికాలంలో చర్మం పొడిబారడం, దురద లాంటి సమస్యలు ఇబ్బంది పెడుతుంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటప్పుడు తేమను అందించడమే కాకుండా, చర్మ రక్షణ పొరకి ఆరోగ్యాన్ని కూడా ఇవ్వాలంటున్నారు. అందుకే సెరమైడ్స్, షియా బటర్, హైలురోనిక్ యాసిలున్న ప్రొడక్ట్‌?కు ప్రాధాన్యమివ్వాలని చెబుతున్నారు. పెదాలకీ విటమిన్ ఇ, షియాబటర్ వంటివి ఉన్న లిప్‌బామ్ వాడితే మేలని సూచిస్తున్నారు. సెరామైడ్ క్రీమ్ చర్మానికి తేమను అందిస్తుందని, ఇది పొడి చర్మంపై ఉపయోగించడానికి అనుకూలంగా ఉంటుందని అధ్యయనం పేర్కొంది. జిడ్డు చర్మం ఉన్నవారి ముఖం చలికాలంలో జిడ్డుగా కనిపించడమనేది పెద్దగా ఉండదు. దీనివల్ల పదే పదే ముఖాన్ని కడగాల్సిన పని ఉండదని, చర్మ పొడిబారడం అనేదే కూడా ఉండదని, దీంతో మాయిశ్చరైజర్‌తో పనిలేదని భావిస్తారు. కానీ.. ఏ చర్మం వారికైనా రక్షణ అవసరమంటున్నారు నిపుణులు. చర్మంలో తేమ తగ్గడమనేది లోతుగా కణాల నుంచీ మొదలవుతుందని, అది అందరికీ త్వరగా బయటపడదని చెబుతున్నారు. దీన్నే 'మైక్రో డ్యామేజింగ్' అని అంటున్నారు. కాబట్టే వీళ్లలో వైట్‌హెడ్స్, దద్దుర్లు వంటివి రావొచ్చని హెచ్చరిస్తున్నారు. వాటి నుంచి తప్పించుకోవాలంటే మాయిశ్చరైజర్ తప్పకుండా రాసుకోవాలని సూచిస్తున్నారు. కాకపోతే జిడ్డును పెంచని రకాలను ఎంచుకుంటే సరిపోతుందని చెబుతున్నారు. యూవీ కిరణాల ప్రభావం కేవలం వేసవికే పరిమితం కాదు. ఏడాది పొడవునా ఉంటుంది. చలిగా ఉంది, సన్‌స్క్రీన్ అనవసరం అని పక్కన పెడితే పిగ్మెంటేషన్, ముడతలు, వృ ద్ధాప్య ఛాయల బారిన పడాల్సి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, కాలమేదైనా దీన్ని రాయడం తప్పనిసరంటున్నారు. వాతావరణం లేదా సీజన్ ఏదైనా, ప్రతిరోజూ సన్‌స్క్రీన్ అప్లై చేయడం తప్పనిసరి అని అధ్యయనం పేర్కొంది. చలివేళ వేడినీళ్లతో స్నానం చేస్తే కలిగే హాయే వేరు. ఓ పట్టాన స్నానం ముగించాలని అనిపించదు. ఇది మనకి మేలు చేస్తోందని భావిస్తాం. కానీ, చర్మంలో సహజ నూనెల్ని తొలగిస్తుందంటున్నారు నిపుణులు. ఫలితంగా, చర్మం పొడిబారడం, దురద, ఎర్రబడటం వంటి సమస్యల బారిన పడతామని హెచ్చరిస్తున్నారు. అప్పుడే చర్మం ఆరోగ్యంగా ఉంటుందని తెలియజేస్తున్నారు.

చుండ్రు వస్తుంది తలకి నూనె పెట్టొద్దు, జిడ్డు పట్టదు తలస్నానాలు వాయిదా వేయొచ్చని చాలామంది అనుకుంటారు. కానీ చలి ప్రభావం కురులమీదా పడుతుందంటున్నారు నిపుణులు. కాబట్టే, నిర్జీవంగా తయారవుతాయని చెబుతున్నారు. అలాగే చివర్లు చిట్లుతాయి, కురులు రాలటానికీ కారణమవుతాయని తెలియజేస్తున్నారు. అందుకే నూనె రాయడం, వారానికి రెండుసార్లు తలస్నానం తప్పనిసరిగా చేయాలని పేర్కొంటున్నారు. ఈ క్రమంలో చలికాలం చర్మ అవసరాలు మారతాయంతే! వాటిని గమనించుకుని తగ్గట్టుగా మార్పులు చేసుకోవాలని సూచిస్తున్నారు. శీతాకాలంలో కూడా జుట్టు పొడిగా మారుతుందని అధ్యయనం పేర్కొంది. నూనె లేదా కండిషనర్‌తో తేమగా ఉంచడం వల్ల అది రక్షించబడుతుందని తెలిపింది.

# మూడేళ్లుగా ఇండస్ట్రియల్ మిక్స్‌డ్ ఆయిల్ అక్రమ రవాణా!

## లక్షలాది రూపాయలు జీఎస్టీ చెల్లించకుండా ఖజానాకు భారీగా గండి



**ఒంగోలు, పతాకం న్యూస్:** గెలాక్సీపురి కేంద్రంగా ఇండస్ట్రియల్ మిక్స్‌డ్ ఆయిల్ దందా కొనసాగుతోంది. మూడేళ్లగా అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. మూడేళ్ల క్రితం అంటే 2022-23లో చీమకుర్తి నుంచి రామాయపట్నం పోర్టు పనులకు గ్రానైట్ రాళ్లు రోజుకు వందల సంఖ్యలో లారీలతో తరలించారు. ఆ సందర్భంగా ఇండస్ట్రియల్ మిక్సిడ్ ఆయిల్ అక్రమ తరలింపు ఎక్కువగా జరిగినట్లు సమాచారం. ఒక ట్యాంకర్(20 వేల లీటర్లు) చొప్పున నెలకు 30 ట్యాంకర్లు అంటే సుమారు 6లక్షల లీటర్ల ఆయిల్ అక్రమంగా తరలించినట్లు అంచనా. అందుకు సంబంధించి కోట్ల రూపాయలు జీఎస్టీ చెల్లించకుండా ఈ దందా జరిగిందని అధికారులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. ఈ ఆయిల్ సరఫరాకు సంబంధించి చెన్నైలో రాజమణికి సంబంధించిన లావాదేవీలను పరిశీలిస్తే ఈ దందా బట్టబయిలు అయ్యే అవకాశం ఉంది. అంతే కాదు ఇంత భారీగా రాజమణికి ఇండస్ట్రియల్ ఆయిల్ ఎక్కడ నుంచి వస్తుందనే కోణంలో కూడా విచారణ చేపట్టాల్సి ఉంది.

రెండు ఆయిల్ ట్యాంకర్లు చీమకుర్తి వెళుతుండగా సంతనూతలపాడు సమీపంలో విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. ఆ లారీలలో ఇండస్ట్రియల్ మిక్సిడ్ ఆయిల్ ఒంగోలుకు చెందిన ఏల్చూరి శ్రీనివాసరావు పేరుతో చీమకుర్తికి తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ మిక్స్‌డ్ ఆయిల్ లీటర్ 86 రూపాయలుకు దొరుకుతుండడంతో టిప్పర్లతోపాటు క్వారీల యజమానులు ఎక్కువగా వినియోగిస్తున్నారు. చెన్నైలో 70 రూపాయలకు కొనుగోలు చేసి ఇక్కడ రూ.83 నుంచి రూ.86కు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఏల్చూరి శ్రీనివాసరావు 2022లో శ్రీనివాస లూబ్స్ పేరుతో జీఎస్టీ అనుమతులు తీసుకున్నారు. అప్పటి నుంచి ఎన్ని ట్యాంకర్లు చెన్నై నుంచి ఒంగోలుకు దిగుమతి చేసుకున్నాడు అనేది పరిశీలిస్తే అక్రమ దందా వ్యవహారం బట్టబయలు అవుతుంది. రెండు ట్యాంకర్లు ఆయిల్ అంటే(40వేల లీటర్లు) కు కేవలం 15 వేల లీటర్లకు జీఎస్టీ చెల్లించి అక్రమ రవాణా చేస్తున్నట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. అంటే ఒక్క రోజు సుమారు రూ.2.70 లక్షలు జీఎస్టీ ప్రభుత్వానికి చెల్లించకుండా అక్రమ రవాణాకు పాల్పడ్డారు. ఇండస్ట్రియల్ మిక్సిడ్ ఆయిల్‌ను వాహనాలకు వినియోగించకూడదు. వాడితే ఎక్కువ పొగ, కార్బన్ అవశేషాలు వెలువడతాయి. పర్యావరణం దెబ్బతినడంతో పాటు వాహనాలు త్వరగా మరమ్మతులకు గురవుతాయి. ఆ ఆయిల్‌ను పరిశ్రమలలో ఇంధనంగా ఉపయోగిస్తారు. టెక్స్‌టైల్స్, ఫుడ్, కెమికల్ పరిశ్రమలలో బాయిలర్లలో ఇంధనంగా వినియోగిస్తారు. ఇంకా హాట్ వాటర్ జనరేటర్లకు ఉపయోగిస్తారు. అలాంటి ఇంధనం అక్రమంగా తరలించి లారీలు, టిప్పర్లు, క్వారీలో వినియోగించే వాహనాలకు వినియోగిస్తున్నారు.

మూడేళ్ళగా అక్రమంగా ఇండస్ట్రియల్ ఆయిల్ చెన్నై నుంచి జిల్లాకు తరలిస్తుంటే పౌరసరఫరాల విభాగం కన్నెత్తి చూడకపో వడం చర్చనీయాంశంగా మారింది. అదేవిధంగా వంద లాది ట్యాంకర్లకు జీఎస్టీ చెల్లించకుండా అక్రమంగా తరలిస్తుంటే జీఎస్టీ అధికారులు మిన్నకుండిపోవడం గమనార్హం. ఈ అక్రమ దందాపై విజిలెన్స్ అధికారులు కదిలే వరకు.. పర్యవేక్షించాల్సిన శాఖలు పట్టించు కోకపోవడం వెనుక భారీగా నగదు చేతులు మారుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

చీమకుర్తి ప్రాంతంలో విజిలెన్స్ అధికారులు గుర్తించింది నారాయణకు సంబంధించిన దందా మాత్రమే. ఇంకా నాలుగు ప్రాంతాలలో ఇలాంటి అక్రమంగా ఆయిల్ నిల్వ ఉంచి విక్రయాలు చేసే పాయింట్‌లు ఉన్నట్లు తెలుస్తోంది. పూర్తిస్థాయిలో విచారణ చేస్తే ఈ దందాలో పాత్రధారులు పెరిగే అవకాశం ఉంది.

# ఎస్‌బీఐ కీలక నిర్ణయం..

## తగ్గిన గృహ, వాహన రుణాల వడ్డీ రేట్లు




**ముంబై:** దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) తన వినియోగదారులకు ఊరట కల్పించే నిర?యం తీసుకుంది. పలు కీలక రుణ రేట్లతో పాటు ఎంపిక చేసిన టర్మ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను స్వల్పంగా తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త రేట్లు ఈ నెల 15 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నిర్ణయంతో గ ృహ, వాహన, ఎంఎస్‌ఎంఈ రుణాల ఈఎంఐల భారం తగ్గనుంది. అన్ని కాలపరిమితులపై మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు (ఎంసీఎల్ఆర్)ను 5 బేసిస్ పాయింట్ల మేర ఎస్‌బీఐ తగ్గించింది. దీంతో ఏడాది కాలపరిమితి గల ఎంసీఎల్ఆర్ 8.70 శాతానికి చేరింది. అలాగే ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటు (ఈబీఎల్ఆర్)ను 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 7.90 శాతంగా నిర?యించింది. పాత రుణ గ్రహీతలకు వర్తించే బేస్ రేటును కూడా 10.00 శాతం నుంచి 9.90 శాతానికి తగ్గించింది. మరోవైపు రూ.3 కోట్ల లోపు రిటైల్ టర్మ్ డిపాజిట్లపై కూడా వడ్డీ రేట్లను సవరించింది. 2 నుంచి 3 ఏళ్లలోపు డిపాజిట్లపై వడ్డీని 6.45 శాతం నుంచి 6.40 శాతానికి తగ్గించింది. సీనియర్ సిటిజన్లకు ఇదే కాలపరిమితిపై వడ్డీ రేటు 6.95 శాతం నుంచి 6.90 శాతానికి తగ్గింది. ప్రజాదరణ పొందిన 'అమ ృత్ వ ృష్టి' 444-రోజుల డిపాజిట్ పథకంపై వడ్డీ రేటును 6.60 శాతం నుంచి 6.45 శాతానికి తగ్గించింది.

ప్రభుత్వ రంగ బ్యాంకుల ఆర్థిక పనితీరు మెరుగుపడటంతో 2022-23 ఆర్థిక సంవత్సరం నుంచి వాటికి ప్రభుత్వం ఎలాంటి మూలధనం అందించలేదని ఇటీవలే కేంద్రం వెల్లడించిన విషయం తెలిసిందే.




# రెండో టీ20లో టీమిండియా ఓటమి..

## రాబిన్ ఊతప్ప కీలక వ్యాఖ్యలు



దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో టీమిండియా పరాజయం పాలైంది. ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేయడం కూడా జట్టు ఓటమికి ఒక కారణమని మాజీ క్రికెటర్లు భావిస్తున్నారు. మ్యాచ్ ఓటమిపై మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప స్పందిస్తూ, సూర్యకుమార్ యాదవ్ అనుసరించిన విధానం తనకు నచ్చలేదని అన్నాడు. భారీ లక్ష్యాన్ని ఛేదించేటప్పుడు ఉత్తమ బ్యాటర్లను ముందుగా పంపాలని అభిప్రాయపడ్డాడు.

లోయర్ ఆర్డర్‌లో దూకుడుగా ఆడే ఆటగాడిని టాప్ ఆర్డర్‌కు ప్రమోట్ చేస్తే అతను చెలరేగి ఆడాలని ఊతప్ప పేర్కొన్నాడు. రెండో టీ20లో అక్షర్ పటేల్ అలా వచ్చి 21 బంతుల్లో 21 పరుగులు మాత్రమే చేశాడని తెలిపాడు. హిట్టింగ్‌కు ప్రయత్నించి వికెట్ కోల్పోయినా పర్వాలేదు కానీ, పరుగులు రాబట్టలేకపోయాడని అభిప్రాయపడ్డాడు. అక్షర్ పటేల్‌ను టాప్ ఆర్డర్‌లో పంపాలనే సూర్యకుమార్ యాదవ్ నిరయం తనకు నచ్చలేదని స్పష్టం చేశాడు.

మొదటి లేదా రెండో ఓవర్‌లో వికెట్ కోల్పోయినప్పుడు నిలకడగా ఆడే ఆటగాడు అవసరమని ఊతప్ప అన్నాడు. ఇక్కడ ఏదో పొరపాటు జరుగుతోందని, ఇది అలవాటుగా మారకముందే టీమిండియా దీనిని సరిదిద్దుకోవాలని సూచించాడు. మొదట బ్యాటింగ్ చేసినా, లక్ష్య ఛేదనకు దిగినా మొదటి ముగ్గురు బ్యాటర్లను పదేపదే మార్చకూడదని అభిప్రాయపడ్డాడు. ఇవి కీలక స్థానాలని, సరైన సందరరేలో మాత్రమే పించ్ హిట్టర్‌ను ఉపయోగించాలని వ్యాఖ్యానించాడు. ప్రపంచ కప్‌కు ముందు ఎక్కువ ప్రయోగాలు చేయడం జట్టుకు నష్టం చేకూరుస్తుందని హెచ్చరించాడు.

# ఫామ్ లేమితో తీవ్ర ఇబ్బందులు పడుతున్న

## సూర్యకుమార్, గిల్




టీమిండియా టీ20 కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్.. గత కొద్ది కాలంగా ఫామ్ లేమితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సౌతాఫ్రికాతో జరిగిన రెండు టీ20ల్లోనూ పేలవ ప్రదర్శనే కనబర్చారు. ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన రెండో టీ20లో సూర్య 5, గిల్ 0 పరుగులకే ఔటయ్యారు. వీరిద్దరి ఫామ్‌పై విమర్శలు వస్తున్న నేపథ్యంలో టీమిండియా సహాయ కోచ్ ర్యాన్‌టెన్ డస్కాటే.. కీలక వ్యాఖ్యలు చేశారు.

'ఆస్ట్రేలియా పర్యటన చివరిలో గిల్ మనస్తత్వంలో మంచి మార్పులే వచ్చాయి. ప్రస్తుత సిరీస్‌లో గిల్ ఔట్ అయిన విధానానికి నేను పెద్దగా ఆందోళన చెందను. ఎందుకంటే తొలి టీ20లో మేమే ఆటగాళ్లను పవర్ ప్లేలో దూకుడుగా ఆడమని చెప్పాం. అయితే కటక్‌లో బ్యాటర్లకు అనుకూలించే పిచ్ కాదు. కాబట్టి ఆ మ్యాచులో గిల్ ఆట గురించి పెద్దగా మాట్లాడను. ఇక రెండో టీ20 విషయానికొస్తే.. బ్యాటర్ ఫామ్‌లో లేనప్పుడు మంచి బంతులకు కూడా కొన్నిసార్లు అలా జరుగుతుంది' అని ర్యాన్‌టెన్ అన్నాడు.

'గిల్ ఐపీఎల్‌లో దాదాపు 800 పరుగులు చేశాడు. మాకు అతడిపై నమ్మకం ఉంది. సూర్య కుమార్ విషయంలో కూడా అదే ద ృక్పథంతో ఉన్నాం. కెప్టెన్సీ పాత్రల విషయంలో మా ప్రణాళికలో ఇప్పటికే చాలా దూరం వెళ్లాం. నాణ్యమైన ఆటగాళ్లు, కెప్టెన్లకు మనం మద్దతు ఇవ్వాలి. బయటి నుంచి చూస్తే వాళ్ల పరిస్థితి, ఫామ్ కాస్త ఆందోళనకరంగానే కనిపిస్తుంది. కానీ వారు తిరిగి పుంజుకుంటారని మాకు ఆ ఇద్దరి విషయంలో పూర్తి విశ్వాసం ఉంది' అని ర్యాన్‌టెన్ వెల్లడించాడు.

**పేలవ ప్రదర్శన.. సూర్యకు అసలు ఏమైంది?**

టీమిండియా టీ20 కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ గత కొన్ని రోజులుగా పేలవ ప్రదర్శనలు చేస్తున్నాడు. గత 20 ఇన్నింగ్స్‌ల్లో ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేకపోవడం అభిమానులను కలవరపెడుతోంది.

టీ20ల కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్.. క్రీజులో ఉన్నాడంటే ప్రత్యర్థి బౌలర్లు చిత్తు అవ్వాల్సిందే. ఎలాంటి బంతి వేసిన పెద్ద షాట్లు ఆడటం సూర్యకి వెన్నతో పెట్టిన విద్య. కానీ.. గత కొంతకాలంగా స్కై బ్యాటింగ్‌లో మెరుపు తగ్గుతోంది. పేలవ ప్రదర్శన కొనసాగుతూ వస్తోంది. గత 20 టీ20 ఇన్నింగ్స్‌లో అతడు చేసిన పరుగులు కేవలం 227 మాత్రమే. మరి సూర్య ఏమైంది? ఈ పేలవ ప్రదర్శన వెనుక కారణాలేంటి? ఈ 20 ఇన్నింగ్స్‌లో అతడు 12 సార్లు మూడో స్థానంలో, 8 సార్లు నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కి దిగాడు. వీటిల్లో పాకిస్తాన్ మీద చేసిన 47 పరుగులు, ఆస్ట్రేలియాపై సాధించిన 39 పరుగులు మినహా.. ఇంకా చెప్పుకో దగ్గ ప్రదర్శనలు అయితే లేవు. వీటిల్లో కనీసం ఒక్క హాఫ్ సెంచరీ కూడా లేకపోవడం గమనార్హం. సౌతాఫ్రికాతో జరిగిన కటక్ టీ20లో 12 పరుగులు, ముల్లాన్‌పూర్‌లో జరిగిన రెండో టీ20లో కేవలం 5 పరుగులు మాత్రమే చేసి నిరాశపర్చాడు.

సూర్య సాధారణంగా వన్ డౌన్‌లో బ్యాటింగ్‌కి దిగుతాడు. కానీ ఈ మధ్య కొన్నిసార్లు బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేర్పులు జరుగుతుండటంతో నాలుగో స్థానంలో కూడా బ్యాటింగ్‌కి రావాల్సి వస్తుంది. ఇది కూడా సూర్య ప్రదర్శనపై ప్రభావం చూపుతుందని అభిమానులు విశ్లేషిస్తున్నారు. ప్రతిషా'త్మక టీ20 వరల్డ్ కప్ సమీపిస్తోన్న నేపథ్యంలో సూర్య వరుస వైఫల్యాలు టీమిండియాను కలవరపెడుతోంది. స్కై వీలైనంత త్వరగా ఫామ్ అందుకుని జట్టుకు విలువైన నాక్‌లు ఆడి గెలిపించాలని అభిమానులు కోరుకుంటున్నారు.




## ప్రభాస్ సినిమాలో అనుష్క శర్మ!



కల్కి సీక్వెల్‌లో నటించడానికి ప్రియాంక భారీగా డిమాండ్ చేసినట్లు సమాచారం. అలాగే షెడ్యూల్ విషయంలోనూ ఇద్దరికీ సెట్ కాకపోవడంతో ఆమెను కూడా ఈ ప్రాజెక్ట్‌లో ఎంపిక చేయలేదని తెలిసింది! దీంతో మరికొంత మంది బాలీవుడ్ హీరోయిన్ల పేర్లను మేకర్స్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో ఆలియా భట్?, సాయి పల్లవి, అనుష్క శర్మ పేర్లు ఉన్నాయని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. ఈ ముగ్గురిలో ఒక్కరిని కల్కి సీక్వెల్?లో ఎంపిక చేస్తారని ప్రచారం సాగుతోంది. అయితే దీనిపై మేకర్స్? నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఇప్పటికైతే సీక్వెల్?లో ఫీమేల్ లీడ్ మాత్రం కనార్మ్ కాలేదు.

ఇదిలా ఉండగా ఈ భారీ బడ్జెట్ మూవీ నుంచి దీపిక ఇదివరకే వైదొలిగారు. 'కల్కి సీక్వెల్‌లో దీపిక భాగం కాదని అధికారికంగా తెలియజేస్తున్నాం. జాగ్రత్తగా ఆలోచించిన తర్వాతే మేం ఈ నిర?యం తీసుకున్నాం. ఫస్ట్ పార్ట్?లో ఆమెతో సుదీర్ఘ ప్రయాణం చేసినప్పటికీ కల్కి 2 లో ఆమె భాగస్వామి కాలేకపోయింది. గొప్ప టీమ్‌తో కల్కి సీక్వెల్ మీ ముందుకు వస్తుంది. దీపిక భవిష్యత్?లో మంచి సినిమాలతో అలరించాలని కోరుకుంటున్నాం' అని సినిమా నిర్మాణ సంస్థ సోషల్? మీడియా వేదిక గతంలోనే ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

భారీ అంచనాలతో తెరకెక్కిన 'కల్కి 2898 ఏడి' సినిమాకు ప్రేక్షకుల నుంచి భారీ స్పందన దక్కింది. ఇందులో ప్రభాస్‌తో పాటు దీపికా పదుకొణె ప్రధాన పాత్రలో కనిపించి మంచి ప్రశంసలు అందుకున్నారు.

దాదాపు 600 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ మైథో-సైఫై ఎపిక్ మూవీ దాదాపు రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ప్రభాస్ కెరీర్‌కు పాన్ వర్ల్డ్ స్థాయికి తీసుకెళ్లింది. కల్కి సినిమాలో ప్రభాస్?- దీపికల పాత్రలు సినిమాకు హైలైట్‌గా నిలిచాయి. అయితే దీపిక ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకున్న తర్వాత ఆమె పాత్రలో మరో నటి ఎంట్రీ ఇవ్వబోతుందని స్పష్టమైంది. దీంతో 'కల్కి' సీక్వెల్‌పై కొత్త ఊహాగానాలు మొదలయ్యాయి.

## దర్శకుడితో ఈషా రెబ్బా ప్రేమాయణం?



టాలీవుడ్‌లో పెళ్లిళ్ల సందడి కొనసాగుతోంది. ఇటీవల నటి సమంత, దర్శకుడు రాజ్ నిడిమోరును వివాహం చేసుకుని ఆశ్చర్యపరచగా, ఇప్పుడు అదే బాటలో మరో జంట పెళ్లి పీటలెక్కనుందనే వార్తలు ఇండస్ట్రీలో జోరుగా వినిపిస్తున్నాయి. విలక్షణ నటి ఈషా రెబ్బా, విభిన్న చిత్రాల దర్శకుడు తరుణ్ భాస్కర్ త్వరలో వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారని ప్రచారం జరుగుతోంది. గత కొంతకాలంగా ఈషా రెబ్బా, తరుణ్ భాస్కర్ ప్రేమలో ఉన్నారని, డేటింగ్ చేస్తున్నారని సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ క్రమంలోనే వీరిద్దరూ తమ బంధాన్ని మరో మెట్టు ఎక్కించాలని నిర?యించుకున్నట్లు తెలుస్తోంది. ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతో వచ్చే ఏడాది వీరి వివాహం జరగనుందని ఫిల్మ్‌నగర్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

అయితే, సమంత లాగే వీరు కూడా పెళ్లి జరిగే వరకు విషయాన్ని గోప్యంగా ఉంచి, ఆ తర్వాతే అధికారికంగా ప్రకటించాలని భావిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ వార్త టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. అయితే, ఈ వదంతులపై ఇప్పటివరకు ఈషా రెబ్బా గానీ, తరుణ్ భాస్కర్ గానీ స్పందించలేదు. వారి నుంచి అధికారిక ప్రకటన వస్తేనే ఈ వార్తల్లో నిజమెంత అనేది స్పష్టమవుతుంది.

## బాలయ్య కెరీర్‌లోనే ఆల్ టైమ్ రికార్డ్.. 'అఖండ 2' ఫస్ట్ డే కలెక్షన్స్



నటసింహం నందమూరి బాలకృష?, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన 'అఖండ 2' చిత్రం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. భారీ అంచనాల నడుమ నిన్న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా, తొలిరోజే రూ. 59.5 కోట్లు గ్రాస్ వసూలు చేసి సరికొత్త రికార్డు నెలకొల్పింది. ఈ భారీ వసూళ్లతో బాలకృష్ణ తన కెరీర్‌లోనే అత్యధిక ఫస్ట్ డే కలెక్షన్స్ సాధించిన చిత్రంగా 'అఖండ 2' నిలిచింది. ప్రీమియర్ షోలతో కలిపి ఈ మొత్తం వసూలైనట్లు చిత్ర నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ అధికారికంగా ప్రకటించింది. 2021లో విడుదలై సంచలనం సృష్టించిన 'అఖండ' చిత్రానికి సీక్వెల్‌గా ఈ సినిమా తెరకెక్కింది.

బాలయ్య నటనకు, బోయపాటి టేకింగ్‌కు మంచి స్పందన ఫ్యాంటసీ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో బాలకృష్ణ పవర్‌ఫుల్ నటన, బోయపాటి శ్రీను టేకింగ్‌కు అభిమానుల నుంచి అదు?తమైన స్పందన వస్తోంది. వీరిద్దరి కలయికలో వచ్చిన సినిమా కావడంతో విడుదల ముందు నుంచే దీనిపై భారీ అంచనాలు నెలకొనడం, అవి ఇప్పుడు నిజం కావడం విశేషం.




Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem, VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**